# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 బుధవారం 04 సెప్టెంబర్ 2024

Digital Edition


## ఇకపై జిల్లాల్లోనూ హైడ్రా..

### ఎవరినీ వదిలిపెట్టం: సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు..

ప్రజా గొంతుక డెస్క్



రాష్ట్రంలో ఆక్రమణలపై సీఎం రేవంత్రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా చెరువులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. హైడ్రా తరహా వ్యవస్థను జిల్లాలకు కూడా విస్తరిస్తామన్నారు. అలాంటి వ్యవస్థతోనే కఠిన చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు సూచించారు.వరుసగా రెండోరోజు సీఎం రేవంత్ రెడ్డి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్కలతో పాటు ఎమ్మెల్యేలతో కలిసి క్షేత్రస్థాయిలో వరద నష్టాన్ని పరిశీలిస్తున్నారు. సోమవారం ఖమ్మం జిల్లాలో వరద బాధిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన సీఎం రేవంత్రెడ్డి... ఇవాళ మహబూబాబాద్ జిల్లాలో పర్యటిస్తున్నారు. ఖమ్మం నుంచి రోడ్డుమార్గం ద్వారా మహబూబాబాద్ చేరుకున్న సీఎం... సీతారాం తండాలో వరద బీభత్సాన్ని కళ్లారా చూశారు. కొట్టుకుపోయిన రహదారులను పరిశీలించారు. అనంతరం పురుషోత్తమయ్యగూడెం చేరుకున్న రేవంత్ బృందం.. అక్కడ నీటమునిగిన పంట పొలాలను పరిశీలించారు. జరిగిన నష్టంపై వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వరద బాధితులతో మాట్లాడిన సీఎం రేవంత్.. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం జిల్లాలో వరద నష్టంపై, మహబూబాబాద్ కలెక్టరేట్లో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్రెడ్డిమాట్లాడుతూఎక్కడికక్కడ వరద సమస్యలు పరిష్కరించేలా.. కలెక్టర్లకు, ఇంచార్జ్ మంత్రులకు పూర్తి స్వేచ్ఛనిస్తున్నామని రేవంత్రెడ్డి పేర్కొన్నారు. వరదలతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులు దెబ్బతిన్నాయని.. ప్రాణనష్టం తగ్గించగలిగామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రెవెన్యూ, పోలీస్ అధికారులనుఅభినందిస్తున్నానన్నారు. వరద బాధితులకు సహాయక చర్యలు కొనసాగుతాయని.. 30 వేల ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లు అంచనా అందిందన్నారు.కాగా.. రాష్ట్రంలో ఆక్రమణలపై సీఎం రేవంత్రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా చెరువులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. హైడ్రా తరహా వ్యవస్థను జిల్లాలకు కూడా విస్తరిస్తామన్నారు. అలాంటి వ్యవస్థతోనే కఠిన చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు సూచించారు. ఎవరెన్ని మాట్లాడినా ఆక్రమణలకు ఫుల్స్టాప్ పెట్టాల్సిందేన్నారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా హైడ్రా ముందుకు వెళ్తుందన్నారు. చెరువుల కబ్జాలతోనే ఈ ప్రకృతి వైపరీత్యమని.. చెరువులు, కుంటల కబ్జాలపై చర్యలు తప్పవు అంటూ హెచ్చరించారు.

## విపత్తుగా ప్రకటించడం కాదు

## నిధులు ఇస్తున్నామా లేదా

ప్రజా గొంతుక డెస్క్



రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో బీజేపీ సభ్యత్వ కార్యక్రమం వాయిదా వేసుకున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. దురదృష్టవశాత్తూ కొందరు ప్రాణాలు కోల్పోయారని.. రాష్ట్రంలో వర్ష పరిస్థితులపై మోడీ, అమిత్ షా రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడారని వెల్లడించారు. కేంద్రం ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపించిందన్నారు. కేంద్ర హెూంసెక్రటరీ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో రెగ్యులర్గా టచ్లో ఉన్నారని చెప్పారు. అవసరం అయిన సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. దెబ్బతిన్న జాతీయ రహదారులను వెంటనే మరమ్మతులు చేయాలని ప్రధాని కార్యాలయం ఆదేశించిందని కిషన్ రెడ్డి తెలిపారు. ఖమ్మం ప్రాంతంలో దెబ్బతిన్న రోడ్లు, రైల్వే ట్రాక్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కేంద్రం ఆదేశించిందన్నారు.నివేదిక ఇస్తే కేంద్రం నిధులు ఇస్తుంది.. ! పార్టీ స్థానిక కార్యకర్తలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చామన్నారు. ఎక్కడ పొరపాటు జరిగిందో రాజకీయ విమర్శలు చేయకుండా సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని పార్టీకి ఆదేశించామన్నారు. స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్లో కేంద్ర నిధులు ఉంటాయన్నారు. నిధులకు కొరత లేదని, వాటితో సహాయ కార్యక్రమాలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. గతంలో ఖర్చు చేసిన నిధులపై ప్రభుత్వం యుటిలైజేషన్ సర్టిఫికెట్ సబ్మిట్ చేయలేదన్నారుఅవసరం అయిన సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. దెబ్బతిన్న జాతీయ రహదారులను వెంటనే మరమ్మతులు చేయాలని ప్రధాని కార్యాలయం ఆదేశించిందని కిషన్ రెడ్డి తెలిపారు. ఖమ్మం ప్రాంతంలో దెబ్బతిన్న రోడ్లు, రైల్వే ట్రాక్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కేంద్రం ఆదేశించిందన్నారు.మృతి చెందిన వారికి కేంద్రం రూ.3 లక్షలు ఇస్తుందని చెప్పారు. సీఎం వీటిని కలుపుకుని రూ.5లక్షలు అన్నారా లేక రాష్ట్ర సర్కారు తరఫున అన్నారో తెలియదన్నారు. ఇతర నష్టాలు జరిగిన వాటికి కూడా కేంద్రం సహాయం అందిస్తుందన్నారు. గొర్రెలు చనిపోతే ఒక్కో గొర్రెకు నాలుగు వేలు.. గేదెకు 32 వేలు ఇస్తుందన్నారు. పొలంలో మట్టి పేరుకు పోతే ఒక హెక్టార్కు 18 వేలు కేంద్రం ఇస్తుందన్నారు. ఉద్యాన పంటలు నష్టపోతే కేంద్రం సహకారం అందిస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రిపోర్ట్ పంపించి కేంద్రం నుండి నిధులు పొందాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహాయము చేయాలి%"" % వైద్యము అందించాలి, మంచి నీళు ్ళ ఇవ్వాలి%"" % పూర్తిగా కోల్పోయిన వారికి వెంటనే అన్ని అందించాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అవసరమైతే ప్రధాని పర్యటిస్తారని చెప్పారు. జాతీయ విపత్తుగా ఎక్కడా ప్రకటించడం లేదన్నారు. విపత్తుగా ప్రకటించడం కాదు నిధులు ఇస్తున్నామా లేదా అనేది ముఖ్యమన్నారు. వెంటనే విపత్తు జరిగిన ప్రాంతానికి వెళ్లి సహాయక చర్యలకు విఘాతం కలిగించవద్దనేది కేంద్ర ప్రభుత్వ విధానమని చెప్పుకొచ్చారు. కేరళలో అంత విపత్తు సంభవించిన వెంటనే ప్రధాని వెళ్లలేదన్నారు. ఇప్పటి వరకు స్థానిక అధికారులు బాధితుల దగ్గరకి వెళ్ళలేదని.. వారికి సహాయం అందించలేదు అని బాధితులు అంటున్నారని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు

## బాలకృష్ణ ,ఎన్టీఆర్ రెండు కోట్లు విరాళం

ప్రజా గొంతుక డెస్క్

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల కారణంగా ఇరు రాష్ట్రాల ప్రజలు అల్లాడిపోయారు. ఈ క్రమంలో వరద బాధితులను ఆదుకునేందుకు చిత్ర పరిశ్రమ ముందుకు వస్తోంది. ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు విరాళాలను ప్రకటించారు.తాజాగా నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ తమ వంతుగా భారీ విరాళాన్ని ప్రకటించారు. ఇద్దరు ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్కు రూ.50 లక్షలు, తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50 లక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. రెండు రాష్ట్రాలకు కలిపి ఒక్కరు కోటి



రూపాయలు(ఒక రాష్ట్రానికి 50 లక్షల చొప్పున) చొప్పున రెండు కోట్లు రూపాయలు విరాళం ప్రకటించారు. రెండు రాష్ట్రాల్లో త్వరలోనే సాధారణ పరిస్థితులు నెలకొనాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాము అని తెలిపారు.ఇక ఇప్పటికే, సిద్ధు జొన్నలగడ్డ రూ.15 లక్షల చొప్పున మరో హీరో విష్వక్సేన్ రూ.5 లక్షల, కల్కి మూవీ టీం రూ.25 లక్షల చొప్పున విరాళం ప్రకటించారు.

## 36 గంటల్లో రైల్వే ట్రాక్ పునరుద్ధరణ

ప్రజా గొంతుక డెస్క్



తెలంగాణలో కురిసిన భారీ వర్షాలకుమహబూబాబాద్ జిల్లాలోని ఇంటికన్నె రైల్వే స్టేషన్ సమీపంలోని పెద్ద మోరీ వద్ద వరద ప్రవాహానికి కొట్టుకుపోయిన రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పూర్తి అయింది. ఈ పట్టాల పునరుద్ధరణ నిర్మాణ మరమ్మతు పనులను రైల్వే శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన కేవలం 36 గంటల్లో పూర్తి చేసి రికార్డు సృష్టించారు.తాజాగా నిర్మాణ పనులు తుది దశకు చేరుకోవడంతో రైల్వే అధికారులు ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు. ఆదివారం తెలంగాణ వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల కారణంగా ట్రాక్ కొట్టుకుపోవటంతో వందలాది రైళ్లను దక్షిణమధ్య రైల్వే రద్దు చేసింది. కొన్ని రైళ్లను దారిమళ్లించి విషయం తెలిసిందే. రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పూర్తి కావటంతో రేపటి(బుధవారం) నుంచి యాధావిధిగా రాకపోకలు కొసాగుతాయని రైల్వే అధికారులు పేర్కొన్నారు

## వరద బాధితుల సహాయార్థం రూ.130 కోట్ల విరాళం



### మానవత్వం చాటుకున్న తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు

### సహాయనిధిలో జమచేసిన పత్రాలు ముఖ్యమంత్రికి అందజేత

ప్రజా గొంతుక డెస్క్

భారీ వర్షాలు, వరదల కారణంగా సర్వం కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వానికి అండగా నిలుస్తూ తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులంతా ఉదారత చాటుకున్నారు. వరద బాధితుల కోసం ఉద్యోగులంతా కలిసి తమ ఒకరోజు మూల వేతనం రూ.130 కోట్లను ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ నాయకులు ఈరోజు మహబూబాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఈ మేరకు సతకాలతో కూడిన అంగీకార పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగులందరినీ అభినందించారు. “వరద బాధితుల కోసం తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు ఒకరోజు మూలవేతనాన్ని అందించడం వారి మానవత్వానికి ఒక ప్రతీక. మనస్ఫూర్తిగా వారిని అభినందిస్తున్నాను. త్వరలోనే మీ ఉద్యోగ జేఏసీలతోసచివాలయంలో ప్రత్యేకంగా సమావేశమవుతాను” అని సీఎం తెలిపారు. తెలంగాణ ప్రజలు విపత్తులో ఉన్న సమయంలో ఉద్యోగులంతా కలిసి సీఎం సహాయ నిధికి రూ.130 కోట్లు విరాళం ఇవ్వడం గొప్ప విషయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఉద్యోగులు అందరికీ మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

## లాడ్జిలను ఆకస్మికంగా తనిఖీలు చేసిన ఏఎస్పీ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని పలు లాడ్జి లను భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సోమవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు.రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు.లాడ్జి పరిసరాలు స్పష్టంగా కన్పించేలా తప్పనిసరిగా సి.సి కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.అనుమానా స్పదులు లాడ్జిల్లో బసచేసిన సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. లాడ్జీల్లో బస చేసే యాత్రికుల వద్ద సరైన ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలని, అందరి వివరాలు రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు.చట్ట విరుద్ధంగా ఎవరికీ గదులు ఇవ్వవద్దన్నారు. అనుమానితుల వివరాలను వెంటనే తమకు తెలియజేయాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రముఖ పండ్ల వ్యాపారి చేతులమీదుగా,చర్చి (ప్రార్థనలయాలకు)పండ్ల పంపిణీ...



దీవెనలు అందించిన చర్చి పాస్టర్లు.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల్ జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా అలంపూర్,నియోజకవర్గ,ఉమ్మడిఎర్రవల్లి,ఇటిక్యాలమండలాలకుసంబంధించిన(24)గ్రామాలకు సంబంధించిన చర్చి (ప్రార్థనలయాలకు) సెప్టెంబర్ నెల మొదటి ఆదివారంనుపురస్కరించుకొని ఎర్రవల్లిలోని ప్రముఖ పూల,పండ్ల వ్యాపారి పూల.మద్దిలేటి దేవుని దయవలన తన వ్యాపారంబాగాజరుగుతున్నందున(నిండు)హృదయంతో అన్ని గ్రామాల చర్చలతోపాటుగాఉరుకుందఈరన్నస్వామిగుడికి(5 )బాక్సుల,అరటిపండ్లు మరియు పూలు చర్చిపాస్టర్లకు,దేవాలయ పూజారులకుతనచేతులమీదుగాభక్తులసౌకర్యార్థంఉచితంగాఅందజేశారు. ఈవిధంగాపూలవ్యాపారిమద్దిలేటిప్రార్థనలయాలకు దేవాలయాలకు ఉచితంగాపండ్లుమరియు పూలు పంపిణీ చేసినందున వారు వ్యాపారఅభివృద్ధిలోనూకుటుంబాభివృద్ధిలోనూ మంచిగా ఉండాలని చర్చిపాస్టర్లు,పూజారులు వారి కుటుంబం కొరకు మంచిఆయుష్షు,ఆరోగ్యంఇవ్వాలనిపూజారులు, పాస్టర్లు ప్రార్థన చేసి ఆశీస్సులుఅందజేయడం జరిగింది.

## వరద బాధితులను ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించిను



ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్ నల్లగొండ జిల్లా//

నల్లగొండ జిల్లా డిండి మండల పరిధిలోని గోనబోయినపల్లి గ్రామానికి చెందిన పలువురు చేపలు పట్టటానికి వెళ్లి సిద్దాపూర్ శివారులోని రాతి బండపై ఉంటున్న చిన్నపిల్లలతో సహా 10 మంది చెంచులు వరద మధ్యలో చిక్కుకున్న విషయం తెలుసుకొని వారి క్షేమ సమాచారాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వాగులో చిక్కుకున్న వారిని బయటకు తీసుకువచ్చేందుకు స్వయంగా రంగంలోకి దిగి,గజ ఈతగాళ్ల సహాయంతో వాగులో చిక్కుకున్న వారిని రక్షించేందుకు నేడు ఉదయం 7:00గంటలకు సిద్దాపురం సమీపంలోని డిండి వాగు వద్దకు చేరుకొని వరద బాధితులను నేరుగా కలిసి ప్రభుత్వం అండగా ఉంటుందని సహచార ఎమ్మెల్యే వంశీ కృష్ణ తో కలిసి భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ భారీ వర్షాలు, వరదల కారణంగా మరణించిన వ్యక్తుల కుటుంబాలకు అందించే ఎక్స్ గ్రేషియాను రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షలకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు. వర్షాలు, వరదల కారణంగా పూర్తిగా దెబ్బతిన్న పంటలకు ఒక్కో ఎకరానికి రూ.10 వేల చొప్పున పంట నష్ట పరిహారం అందించేందుకు తక్షణ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆదేశించారు అని అన్నారు. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, వెంటనే క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని చెప్పారు. ప్రజలకు నిత్యావసర వస్తువుల పంపిణీ, సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని అన్నారు.భారీ వర్షాలు,వరదలతో వాటిల్లిన నష్టంపై అన్ని విభాగాల నుంచి ప్రాథమిక నివేదికలు తెప్పించి,బాధితులను ఆదుకోవాలి అని అన్నారు.గత మూడు రోజులుగా భారీ వర్షాలతో అతలాకుతలమై ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సహాయక చర్యల్లో నిర్లక్ష్యం వహించొద్దని అధికారులను ఆదేశించారు.పేదలను ఆదుకోవడంలో ఎక్కడ రాజీ పడబోమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,డిండి మాజీ సర్పంచ్ శైలేష్,గడ్డామిది సాయి,మేకల కాసన్న,బద్దెల శ్రీను,శ్రీనివాస్ గౌడ్, సాయి బాబా, ఖలీమ్,పోలీస్ శాఖ యంత్రాంగం, రెవెన్యూ శాఖ యంత్రాంగం,అచ్చంపేట పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాగులో చిక్కుకున్న 10 మంది చెంచులు సేఫ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //షేక్ షాకీర్//నల్గొండ జిల్లా :



నల్గొండ జిల్లా డిండి మండలం దెయ్యం గుండ్లకు చెందిన 10 మంది ఉప్పొంగి ప్రవహిస్తున్న దుందుబి వాగులో చిక్కుకున్నారు. తేనె వేటకు అటవీ ప్రాంతానికి వెళ్లిన వీరంతా గోనబోయినపల్లి నుంచి దారి తప్పినట్టు తెలిసింది. సోమవారం నుంచి గాలింపు చర్యలు చేపట్టిన రెవిన్యూ,అటవీ,పోలీస్ శాఖ అధికారులు ఎట్టకేలకు నల్లమల అడవిలో వారు ఉన్న ప్రాంతాన్ని గుర్తించారు. అతికష్టంపై చెంచుల దగ్గరికి చేరుకున్న రెస్క్యూ టీమ్. మరికాసేపట్లో సురక్షిత ప్రాంతానికి తరలించనున్న రెస్క్యూ టీమ్. నిన్న మధ్యాహ్న సమయంలో తేనె వేట కోసం నల్లమల అడవికి వెళ్ళిన పది మంది చెంచులు. ఒక్కసారిగా దుందుభి వాగు ఉధృతి పెరగడం తో అడవిలోని వాగు అవతల చిక్కుకున్న చెంచులు. రాత్రంతా నల్లమల లో బిక్కు బిక్కు మంటూ జాగారం చేసిన భాదితులు. డ్రోన్ కెమెరా ద్వారా భాదితుల ఆచూకీ కనుగొన్న పోలీసులు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ నేతృత్వంలో రెస్క్యూ టీమ్ ఆపరేషన్ సక్సెస్ చేసిన దేవరకొండ డీఎస్పీ గిరిబాబు,డిండి సీఐ సురేష్,ఎస్ఐ రాజు. భాదితుల దగ్గరికి చేరుకున్న ఎమ్మెల్యే బాలూ నాయక్. భాదితులందరినీ స్వగ్రామానికి తరలించిన పోలీసులు.

# బ్యాక్ వాటర్ తో నష్టపోయిన పంట పొలాలకి ప్రభుత్వం అండగా ఉంటది

రైతులకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా మంగళవారం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కాలేశ్వరం బ్యాక్ వాటర్తో మునిగిపోయిన పంట పొలాల్లో పర్యటించారు అన్నారం బ్యారేజీను సందర్శించి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానని రైతులకు భరోసా కల్పించారు అనంతరం మాట్లాడుతూపంటలు మునగకుండా కరకట్టల నిర్మాణం చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు కమిషన్లు, కాంట్రాక్టర్లకు దోచు పెట్టేందుకే కాలేశ్వరం ప్రాజెక్టును మాజీ సీఎం కేసీఆర్ చేపట్టారు కాకా వెంకటస్వామి తుమ్మిడి హట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మిస్తే 33 వేల కోట్లతో ప్రాజెక్టు పూర్తవుతోందని చెప్పారు కెసిఆర్ కమిషన్లకు కక్కుర్తి పడి మేడిగడ్డ వద్ద కాలేశ్వరాన్ని నిర్మించి మంచిర్యాల,చెన్నూరు, మంథని భూపాలపల్లి నియోజకవర్గాల్లోని వేల ఎకరాల పంట పొలాలు కాలేశ్వరం బ్యాక్ వాటర్ వల్ల మునిగిపోవడానికి కారణమయ్యాడు ఈ ప్రాజెక్టు లక్ష 25 వేల కోట్లను ఖర్చు చేసి కమిషన్ల ను దోచుకోవడమే కాకుండా కాంట్రాక్టర్లను ప్రపంచంలోనే ధనవంతుడుగా మార్చిండు గత బిఆర్ఎస్ పాలకులు బ్యాక్ వాటర్ వల్ల చెన్నూరు నియోజకవర్గం లో వేల ఎకరాల పంట పొలాలు నాలుగేళ్లుగా ముంపు గురైన ఒక్క పైసా నష్టపరిహారం ఇవ్వలేదు కనీసం నష్టపోయిన రైతులను అప్పటి పాలకులు పరామర్శించిన పాపనా పోలేదు కేటీఆర్ కు ఎలాంటి అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడు కాలేశ్వరం పంపులను ఆన్ చెయ్యకపోతే 50,000 మందితో ధర్నా చేస్తామంటూ అవగాహన లేని మాటలను మాట్లాడాడుఇప్పుడు వచ్చి పరిస్థితి చూస్తే అన్నారం, ఎల్లంపల్లి ప్రాజెక్టు నీళ్ళు ఎటు వెళ్తున్నాయో కనబడుతుంది ఇరిగేషన్ పై అవగాహన లేని కేటీఆర్ మూర?ంగా మాట్లాడుతున్నాడు కాలేశ్వరం ప్రాజెక్టును కెసిఆర్ కుటుంబం ఏటీఎం మెషిన్ లా వాడుకుంది కాంగ్రెస్ సర్కార్ వచ్చిన తర్వాత బ్యాక్ వాటర్ వల్ల పంట నష్టపోతున్న రైతులను ఆదుకోవడానికి కార్యచరణ చేసింది కరకట్టల నిర్మాణానికి ప్రయారిటీ ఇచ్చింది ప్రెజర్ కమిటీ మరింత అధ్యయనం చేసి కరకట్టల నిర్మాణంపై పూర్తి నివేదిక తయారు చేసే పనిలో ఉంది బ్యాక్ వాటర్ తో నష్టపోతున్న రైతులను ఆదుకోవడానికి తానెప్పుడూ సిద్ధంగా ఉంటానని రైతులకు భరోసా కల్పించారు రైతులు మాట్లాడుతూ కరకట్టల నిర్మాణం కానీ తమ పంట పొలాలు, తమ గ్రామమైన సుందరశాలను ముంపు గ్రామంగా ప్రకటించి మార్కెట్ వాల్యూ ప్రకారం పరిహారం ఇప్పించేందుకు ఎమ్మెల్యే వెంకటస్వామి చొరవ చూపాలని కోరారు బిఆర్ఎస్ పాలకులు నష్టపోయిన తమను ఎప్పుడు కూడా పరామర్శించకపోగా నయా పైసా పరిహారం ఇవ్వలేదని ఎమ్మెల్యే ఎదుట వాపోయారు అప్పటి ఎమ్మెల్యే బాల్క సుమన్ కు తమ కష్టాలు చెప్పుకుంటే కాలేశ్వరం ద్వారా మీ ప్రాంతం వంద్రుకు గురవుతుందంటూ తప్పించుకునే ప్రయత్నం చేసిండు గతంలో పనిచేసిన అధికారులు ఇక్కడ వాస్తవ పరిస్థితులను చెప్పకుండా దాచిపెడుతున్నారని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలో అధికారులు రైతులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## దిల్ వాల అమీర్ మానవత్వం చాటుతున్న పెయింటర్

(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి// షేక్ షాకీర్



నిరాశ్రయులైన వృద్ధులకు ఆనారోగ్యంతో భాదపడుతున్న నిరుపేద కుటుంబాలకి మనవంతు సహాయం అందించేందుకు కోటీశ్వరులే ఉండాల్సిన అవసరం లేదుఒకరి భాద చూసి చలించే హృదయం చాలని నిరూపించిన సాధారణ హౌస్ పెయింటర్నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం మధారిగూడేం గ్రామనికి చెందిన హౌస్ పేయింటర్ గా పనిచేస్తున్న అమీర్అలీగత పది సంవత్సరాలుగా రోడ్డు మీద కనబడే నిస్సహాయులకు బోజనం అందిస్తూ చలికాలం లో బస్టాండ్ ఫ్లైఓవర్ షటర్స్ ముందు పడుకునే వృద్ధులకు దుప్పట్లు బోజనం అందిస్తూ ఆనారోగ్యంతో భాదపడుతున్న నిరుపేద కుటుంబానికి చేయూత ఇచ్చేందుకు బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు అందించటం గవర్నమెంట్ స్కూల్ లో చదివే విద్యార్థులకి నోట్ బుక్స్ అందిస్తూ సేవరంగం లోముందుకు సాగుతున్నారుహలియా మిర్యాలగూడపట్టణంలో తనమిత్రులు శ్రేయోభిలాషుల సహకారంతో రక్తదాత సుఖీభవ గ్రూప్ ఏర్పాటు చేసి ప్రాణపాయ స్థితిలో ఉండే వాళ్ళకి రక్తదానం చేయించేలా ప్రోత్సహిస్తూ వివిధ సేవ సంస్థల నుండి వారి సేవలని ప్రోత్సహిస్తూ పురస్కారాలు అందుకున్నారుఅమీర్అలీ మాట్లాడుతూ నేను సేవరంగం లో కోనసాగేందుకూ స్ఫూర్తి మా అమ్మ నాన్న మా ఊరు మధారిగూడేం ప్రజలు అలాగే డా.మునిర్ అహ్మద్ షరిఫ్ గారు నేను పనిచేసిన కూలినుండి నిరాశ్రయులైన వృద్ధులకు సహాయం చేసేందుకు ప్రతిరోజు ఒక వంద రూపాయలు పక్కన పెట్టడం అలవాటుగా చేసుకొనినాతోటి పెయింటర్ మిత్రులు సోషల్ మీడియా మిత్రుల సహకారంతో అమీర్అలీ ఫౌండేషన్ తరుపున మా చేతనైనసహాయం అందించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటాను అని అన్నారు ఎంత సంపాదించాను అనేది కాకుండా మీ ప్రాంతంలో ఉండే నిస్సహాయులకు మీ వంతుగా ఎంతవరకు సహాయం చేయవచ్చో ప్రతి ఒక్కరు ఆలోచన చేస్తే చాలు దేశసేవ లో సమాజసేవలో ఉండే ఆత్మ సంతృప్తి గౌరవం వెలకట్టనిది ప్రతి ఒక్కరు మానవత్వం తో సాటి మనిషికి చేయూతనిచ్చేందుకూ ముందుకు రావలని అమీర్అలీ ఫౌండేషన్ తరుపున విజ్ఞప్తి చేశారు

## రామాలయం ఆవరణలోకి వర్షం నీరు.

జేసీబీ ద్వారా మరమ్మతులు చేపిస్తున్న తాజా మాజీ సర్పంచ్ పత్రల శ్రీనివాస్ గౌడ్,
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 3 :



మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని రామాలయం గుడిలో అకాల వర్షానికి గుడి లోపల ఆవరణలో నీళ్లు జాము కావడంతో వాటిని జెసిపితో మరమ్మతులు చేస్తున్న తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య వజ్జ హరి బొడ్డు సురేష్ జోగిని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురం పాఠశాలలో స్వచ్ఛ పక్వాడ



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలం నరసాపురం సూదిరెడ్డి నాగలక్ష్మి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పరిషత్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణాన్ని శుభ్రపరచి, పాఠశాల పరిసరాలలో ఉన్న చెత్తను తొలగించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్,స్వచ్ఛపాఠశాలఅనే అంశంపై విద్యార్థులను

# ఉద్దేశించి,మాట్లాడిన.

ప్రముఖ కవి ఎం ఎన్ విజయ్ కుమార్. ప్రధానోపాధ్యాయులు కే నాగ రాజు. ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.



జోగులాంబగద్వాలజిల్లా గట్టు మండలం,ఆలూరు జిల్లాపరిషత్,ఉన్నతపాఠశాల యందుగెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కే. నాగరాజు ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్, స్వచ్ఛ పాఠశాల అనే అంశంపై విద్యార్థులను ఉద్దేశించి ప్రముఖ కవి డాక్టర్ ఎం ఎన్ విజయకుమార్ మాట్లాడుతూ,విద్యార్థిని విద్యార్థులు ప్రతిరోజు క్రమంతప్పకుండాపాఠశాలకు రావాలని మరియు నేటివర్షాభావపరిస్థితుల వల్ల సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందునశుభ్రతమరియు వ్యక్తిగత పరిశుభ్రత పాఠశాలపరిశుభ్రత,ఇంటిపరిశుభ్రతపట్లఅవగాహన కలిగి ఉండాలని, స్వచ్ఛభారత్, స్వచ్ఛ పాఠశాల అనే అంశంపై ప్రార్థన సమయంలో విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ఎంఎన్.విజయకుమార్మాట్లాడితెలియజేశారు. ఈ,కార్యక్రమంలోసహచర ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

## గూగుల్ మ్యాప్ పుణ్యమంటూ దారి తప్పిన లారీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్త ప్లేస్‌కి వెళ్లాలంటే గూగుల్ మ్యాపే దిక్కు. అందుకే, గూగుల్ మ్యాప్.ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైపోయింది. డెలివరీ సర్వీసుల నుంచి అనేక అవసరాలకు ఈ రూట్ మ్యాప్పే ఉపయోగపడుతోంది. రోజూ కోట్లాది మంది ఈ గూగుల్ రూట్ మ్యాప్‌ను వాడుతూ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు.అయితే, ఒక్కోసారి తప్పుదారి పట్టిస్తూ తిప్పలు పెడుతోంది ఈ రూట్‌మ్యాప్.అలాంటి ఇన్సిడెంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగింది.గూగుల్ మ్యాప్ ను నమ్ముకొని అడవిలో చిక్కుకుంది ఓ లారీ. ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ నుంచి ఎరువుల బస్తాలతో ములుగు జిల్లా రాజ్‌పేటకు బయలుదేరింది ఒక లారీ. కొత్తగూడెం మీదుగా మణుగూరు రూట్ నుంచి రాజ్ పేటకు చేరుకోవాల్సి ఉంది. కరకగూడెం మండలం రేగల్ల నుంచి గూగుల్ మ్యాప్‌లో తక్కువ కిలో మీటర్ల దూరం చూపించడంతో.డ్రైవర్ ఈ మార్గాన్ని ఎంచుకున్నాడు. రేగల్ల. మర్కోడు మధ్య వాగులు,గుట్టల బాటలో 14 కిలో మీటర్లు అడవి మార్గంలోకి ప్రవేశించింది.ఈ క్రమంలోనే వచ్చిన లారీ బురదలో ఇరుక్కుపోయింది. దీంతో అటుగా వాహనాల రాకపోకలు పెద్దగా కనిపించకపోవడంతో దారి తప్పినట్లు గుర్తించాడు డ్రైవర్.చివరికి స్థానికుల సాయంతో బయటపడ్డారు.గూగుల్ మ్యాప్‌ను నమ్ముకొని కారడవిలో చిక్కుకుపోయాడు లారీ డ్రైవర్.గూగుల్ మ్యాప్‌ను ఫాలో అవుతూ ఇరుక్కుపోయాడు. కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం రేగల్ల-మర్కోడు మధ్య 14 కిలోమీటర్ల మేర అడవిలో ప్రయాణిస్తూ అష్టకష్టాలు పడ్డాడు లారీ డ్రైవర్. చివరికి, జేసీబీ సాయంతో లారీని 5కిలోమీటర్ల మేర వెనక్కి లాక్కుని రావాల్సి వచ్చింది.

## రెండు నెలలుగా కార్మికులకు జీతాలు ఇవ్వని ఆర్ వి ఆర్, ఓబీ కంపెనీ

ప్రజా గొంతుక న్యూస్/మంథని/సెప్టెంబర్ 3

వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న ఆర్ వి ఆర్ టెండర్ నీ బ్లాక్ లిస్టులో పెట్టాలి.ఏఐటీయూసీ నాయకుడు శనిగల శ్రీనివాస్ డిమాండ్. పెద్దపల్లి జిల్లా రామగుండం ఆర్ జీ వన్ ఆర్ వి ఆర్,ఓ సి పి త్రీ ఓబి లో పనిచేస్తున్న వోల్వో డ్రైవర్లు,బ్లాస్టింగ్ కార్మికుల రెండు నెలల వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం శనిగల శ్రీనివాస్ ఏఐటీయూసీ నాయకుడు మాట్లాడుతూ,సింగరేణి సంస్థకు ఓబి కార్మికుల శ్రమతోనే వేల కోట్ల లాభాలు వస్తున్నాయని,అయినా కార్మికులకు సమయానికి వేతనాలు ఇప్పించడంలో మాత్రం యజమాన్యం పూర్తి నిర్లక్ష్యాన్ని అవలంబిస్తుందని,ప్రతి నెల ఏడవ వ తారీకు వేతనాలు ఇవ్వాలని సింగరేణి యాజమాన్యమే సర్కులర్ ఇచ్చినప్పటికీ,దాన్ని అమలు చేయడంలో అధికారులు పూర్తిస్థాయిలో విఫలం అవుతున్నారు.ముప్పై రోజులు కష్టపడి పనిచేసిన,ఎప్పుడు వేతనాలు పడతాయో తెలియని దుస్థితిలో ఈరోజు సింగరేణి కాంటాక్ట్ కార్మికులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకే కుటుంబం,ఒకే లక్ష్యం,ఒకే గమ్యం అని నినాదం చేసే యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల విషయంలో మాత్రం ఎందుకు సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తుందని ఏఐటీయూసీ గా ప్రశ్నిస్తున్నామని,వచ్చేవే అరకొర వేతనాలు అవి కూడా సమయానికి ఇవ్వకపోతే ఆ కుటుంబాలు ఎలా బతకుతాయో చెప్పాలని,ఆర్ వి ఆర్ యజమాన్యం ప్రతి నెల ఇదే తంతును కొనసాగిస్తున్న, అధికారులు ఎందుకు టెండర్ నీ బ్లాక్ లిస్టులో పెట్టడంలేదు. వేతనాలు ఇచ్చేవరకు విధులు బహిష్కరిస్తామని అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోకపోతే ఓబి వోల్వో డ్రైవర్లు,బ్లాస్టింగ్ కార్మికులను, ఐక్యం చేసి సమ్మెను కొనసాగిస్తామని తెలియజేశారు.



## సమయ పాలన పాటించని డాక్టర్లు

(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జున సాగర్ నియోజక వర్గం




నల్గొండ జిల్లా. నాగార్జునసాగర్...నాగార్జున సాగర్ కమలనెహ్రూ ఏరియాఆసుపత్రి సమయపాలన పాటించని డాక్టర్లు.జర్వంతో ప్రభుత్వ దవాఖానకు రోగులు వస్తే 12 గంటలకు రూమ్ కు తలుపులు వేసుకున్న సిబ్బంది.ఇంజక్షన్ రూమ్ దగ్గర రోగుల పడిగాపులు.ఒపి చూసే సమయం ఉదయం 9 నుంచి 2వరకు...10 గంటలకు వచ్చి 12గంటలకు వెళ్ళిపోతున్నడాక్టర్లు.మధ్యాహ్నం 12 దాటితేపత్తా..జాడలేకుండా పోతున్న వైద్యసిబ్బందిరోగులు జిల్లా అధికారి డి సి హెచ్కుసమాచారం అదిచడంతో ఇంజక్షన్ రూమ్ కు చేరుకున్నడాక్టర్ల...ఇంజక్షన్ కోసం రూమ్ దగ్గరరోగులు పడిగాపులురోగులు సూపరెంటెడ్‌కి ఫిర్యాదు..ఇంజక్షన్ ఇవన్నీ నర్స్ పై విచారణ జరిపి చర్యలు తీసుకుంటానని హామీ....

## విషజ్వరాలను అరికట్టాలి.సీపీఎం



(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి //షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం మండలం లోని అన్నీ గ్రామాలలో దోమలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలు విష జ్వరాల బారిన పడి కీళ్ళ నొప్పులతో అల్లాడి పోతున్నారని వెంటనే అధికారులు అప్రమత్తం అయి విషజ్వరాలను అరికట్టాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, సీపీఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు డిమాండ్ చేశారు. మంగళవారం నిడమనూరు లో వారు మాట్లాడుతూ..వరుసగా వర్షాలు.వీటికి తోడు.సీజనల్ వ్యాధులు తొడవ్వడం తో జ్వరాలు విజృంభించి ప్రజలు అల్లాడుతున్నారని, ప్రతి ఇంటికి ఇద్దరు ముగ్గురు చొప్పున విష జ్వరాల బారిన బడి బాధపడుతున్నారని వారు అన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్య అద్వానంగా తయారవడం వల్ల దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైందని వారన్నారు. గత కొన్ని నెలలుగా ఎక్కడ మురికి కాలువలు శుభ్రం చేయడం లేదని చెత్త పేరుకుపోయి దోమలు విపరీతంగా పెరిగిపోయాయని, దోమలు కుట్టిన ప్రజలు మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ వంటి విష జ్వరాలు సోకి, రక్త కణాలు తగ్గిపోయి ప్రాణాపాయ స్థితికి వెళ్ళిపోతున్నారని, వయసుతో సంబంధం లేకుండా చిన్న, పెద్ద,ముసలి ,అందరూ కీళ్ల నొప్పులతో కాలు,చేతులు కదలనిస్థితికి చేరుకుంటున్నారని, ఇలాంటి విష జ్వరాల వల్ల ప్రజలు బెంబేలెత్తిపోతున్నారని వారన్నారు. అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామాలలో దోమల మందులు పిచికారి చేసి, మురికి కాలువలు శుభ్రం చేయించాలని, అన్ని గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు మందులు అందుబాటులో ఉంచాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురవయ్య, వింజమూరు శివ, తోటపల్లి బాల నారాయణ, ముత్యాల కేశవులు, వింజమూరు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ నూతన కమీషనర్ కలిసిన డిప్యూటీ

# మేయర్, కార్పొరేటర్లు



కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ లో నూతనంగా పదివి భాధ్యతలు చేపట్టిన నిజాంపేట్ మునిసిపల్ కమీషనర్ డి.సౌజన్య ను నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించి శాలువాతో సత్కరించిన నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాలాజీ నాయక్, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, సుబ్బారావు నాయకులు స్టాలిన్ రెడ్డి , మెహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్గొండ జిల్లా





నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోనీ పలు గ్రామాల లబ్ధి దారులకు చెక్కుల పంపిణీ.పలు మండలాలకు చెందిన (72) మంది లబ్ధిదారులకు 18,96,500 /- లక్షల రూపాయల విలువగల చెక్కుల పంపిణీ..మిర్యాలగూడ పట్టణం లోని వారి క్యాంపు కార్యాలయంలో చెక్కుల పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో.......మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్ రావు, తిప్పన విజయ్ కుమార్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చిట్టిబాబు నాయక్, ఆ డీసీఎంఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ వీర కోటిరెడ్డి, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన కమిటీ

# సభ్యుడు లొంగుబాటు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ9 చర్ల ప్లాటూన్ లో ఏరియా కమిటీ సభ్యుడిగా పనిచేస్తున్న మడకం అయితాల్.అయిత 2017 సంవత్సరంలో నిషేదిత సీపిఐ మావోయిస్ట్ పార్టీలో మిలీషియా సభ్యుడిగా చేరి,మిలీషియా కమాండర్ అయిన సోడి జోగయ్యతో కలిసి 2020 వరకు పని చేసినాడు.సోడి జోగయ్య మరణానంతరం ఇతను ధళ సభ్యుడిగా ప్రమోషన్ పొంది చర్ల ప్లటూన్ లో పనిచేసి.2021లో ఏరియా కమిటీ సభ్యుడిగా పదోన్నతి పొంది ఇప్పటివరకు చర్ల ప్లటూన్ లో కీలక పాత్ర పోషించాడు.ఇతనిపై తెలంగాణా ప్రభుత్వం తరఫున 04 లక్షల రూపాయల రివార్డ్ కలదు.జిల్లా పోలీసులు ఏర్పాటుచేసిన "ఆపరేషన్ చేయూత" ద్వారా కౌన్సిలింగ్ కార్యక్రమంలో హాజరయిన కుటుంబ సభ్యులు మావోయిస్టు పార్టీలో దళసభ్యులుగా పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులను బయటకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే మడకం అయిత మెరుగైన వైద్యం పొంది జనజీవన స్రవంతిలో కలిసి సాధారణ జీవితాన్ని గడపాలని నిర్ణయించుకుని లొంగిపోయాడు.లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే దళ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా గానీ, స్వయంగా గానీ తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్లో లేదా జిల్లా ఉన్నతాధికారుల వద్ద గానీ సంప్రదించగలరని విజ్ఞప్తి చేస్తున్నాము.లొంగిపోయే దళసభ్యులకు జీవనోపాధి,పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుంది. ఈ సందర్భంగా హామీఇచ్చారు.

## నర్సాపురం ప్రధానోపాధ్యాయుడిగా బెక్కంటి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా బెక్కంటి శ్రీనివాసరావు నియమితులయ్యారు. గతంలో ఇక్కడ పని చేసిన ప్రధానోపాధ్యాయుడు పదవీ విరమణ చేయడంతో నూతన ప్రధానోపాధ్యాయుడిగా బెక్కంటి శ్రీనివాసరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆరు నెలలుగా పాఠశాలలో తనకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిన పాఠశాల ఉపాధ్యాయులందరికీ పేరుపేరునా కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఒకపక్క గుణాత్మకమైన విద్యాసాధన మరో పక్క మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తూ తనవంతుగా పాఠశాలను అభివృద్ధి చేయటానికి అన్ని రకాలుగా కృషి చేస్తానని ఉపాధ్యాయ మిత్రులకు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులందరికీ తన సహాయ సహకారాలు అందిస్తూ పాఠశాలలో గుణాత్మకమైన విద్య సాధించటానికి సమన్వయంతో పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పారశాల స్టాఫ్ సెక్రటరీ చిలకమర్రి శ్రీనివాసు, సీనియర్ ఉపాధ్యాయులు చుక్క శ్రీనివాసరావు, సి.హెచ్.అనిల్ కుమార్ పి.వి.రమణ తదితర ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పాఠశాల ప్రారంభం పట్ల గ్రామస్తుల హర్షాతిరేకాలు



కలెక్టర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన లక్ష్మీనగరం గ్రామస్తులు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ దుమ్ముగూడెం మండలం లక్ష్మీ నగరం గ్రామంలో సి ఎస్ ఐ పాఠశాలను పునః ప్రారంభించడంతో గ్రామంలోని యువత ,విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కలెక్టర్, జిల్లా ఉన్నత విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు మండల విద్యాధికారి సున్నం సమ్మయ్య ఆధ్వర్యంలో డిప్యూటేషన్ పై ఉపాధ్యాయురాలు ఎ.సుశీలను నియమించగా దుమ్ముగూడెం జడ్పీఎస్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎవి .రామారావు, పర్ణశాల జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు ఏజే ప్రభాకర్ లు పాఠశాలను ప్రారంభించారు. అదేవిధంగా పాఠశాల పునః ప్రారంభమయ్యేందుకు తమ వంతు పాత్ర పోషించిన పాత్రికేయ మిత్రులకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు, పాఠశాల మూసి వేయడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకున్న విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల పునః ప్రారంభమవుతుందని తెలవడంతో, విద్యార్థుల తల్లిదండ్రులు తిరిగి ఇదే పాఠశాలకి వారి పిల్లలను తీసుకొని వచ్చారు. ఏది ఏమైనా మండల కేంద్రమైన లక్ష్మీనగరం గ్రామంలో ప్రాథమిక విద్యను అభ్యసించడానికి మూతపడిన పాఠశాల పునః ప్రారంభమవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుడ్ల రామ్మోహన్ రెడ్డి. వీరేందర్, అన్వర్, వేమన, గూడవల్లి శ్రీను, ఎండి బేగ్, నటరాజ్ స్వామి, డింగి కన్నా, సందీప్ ,నరేంద్ర , వెంకటేష్, మురళి, శిరపు శివ, శ్రీధర్, పవన్, శిరపు అప్పల్ రెడ్డి, బత్తుల శోభన్, శ్రీహరి, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే అభివృద్ధికి కృషి చేస్తా...



ఎంపీ గడ్డం వంశీ కృష్ణ

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మండలం కొలనూరు రైల్వే స్టేషన్ లో రైలు ఆల్టింగ్ చేపించాలని,ఆజ్ని ఎక్స్ప్రెస్, కాగజ్నగర్ ఎక్స్ప్రెస్, కరీంనగర్ తిరుపతి ఎక్స్ప్రెస్ రైళ్లు మరియు కొలనూరు రైల్వే గేటు వద్ద పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు గేటు వద్ద శాలువాతో సన్మానించి వినతి పత్రం అందజేసిన పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ, పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు తో కలిసి ఓదెల మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారురైల్వే అభివృద్ధిపై పార్లమెంట్లో చర్చిస్తానని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లం సతీష్ ,సామ రాజేందర్,పలకల సాగర్ ,అల్లువెల్లి రవీందర్,జంగం కొంరయ్య,గాజుల శివశంకర్ ,ఆసరా పెద్దఎర్రయ్య,కోమర్ల మధుసూదన్,జంగ రాయమల్లు,బోయిని షేరాలు,తిరుపతి రెడ్డి,బైరి స్వామి,దొడ్డే స్వామి ,రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి




పద్మశాలి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేత

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పద్మశాలి సేవా సమాజ ట్రస్ట్ అధ్యక్షులు పెండెం చంద్రశేఖర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్ లో పద్మశాలి సేవా సమాజ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పదవ తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పద్మశాలివిద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1983లో స్థాపించిన ట్రస్ట్ ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పద్మశాలి విద్యార్థులను ప్రోత్సహించేందుకే ప్రతిభా పురస్కారాలను అందజేస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులంతా కష్టపడి చదివి తమ తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలతో పాటు నోటు పుస్తకాలు, పెన్నులు బ్యాగులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం, సంఘం గౌరవ అధ్యక్షులు యలగందుల లక్ష్మీనారాయణ, సంఘం మాజీ అధ్యక్షులు పెండెం కృష్ణ, డాక్టర్ వెంకటరమణ, సంఘ ప్రధాన కార్యదర్శి పెండెం వెంకటేశ్వర్లు, కోశాధికారి పెండెం కృష్ణకుమార్, జిహెచ్ఎం సంఘ జిల్లా అధ్యక్షులు ప్రసాద్,యోగా గురువు నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయాలి

సంగిశెట్టి క్రిస్టఫర్ వలిగొండ సెప్టెంబర్ 3 ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ ఉద్యమంలో సమైక్య పాలకుల రాక్షస నిర్బంధాన్ని ఎదిరించి తెలంగాణ సాధన కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను గుర్తించాలని ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని.కోరుతూ మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్. కే శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా క్రిస్టఫర్. మాట్లాడుతూ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినట్లుగా తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని ఇస్తూ ఇంటి నిర్మాణం చేపట్టాలని, అదేవిధంగా జార?ండ్ రాష్ట్రంలో అమలు చేస్తున్న విధంగా 25 వేల రూపాయల పెన్షన్ అందించి ఆదుకోవాలని ఆయన కోరారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమకారులు కొంతమంది నిర్బంధాలను ఎదిరించి పోరాటం చేసిన వారిలో కొంతమంది పై కేసులు అయ్యాయని. మరికొంతమంది.. కేసులు కానటువంటి.ఉద్యమకారులను కూడా గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ గౌడ్, సీనియర్ ఉద్యమకారులు శీలం స్వామి, మహిళా కమిటీ అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, ఐటిపాముల పుష్ప ,మల్లం వెంకటేశం, మంటి రమేష్, మంటి శంకర్, గంగాదారి సత్తయ్య, కదిరేని స్వామి, కన్నెగంటి శ్రీనివాసచారి, పబ్బు లక్ష్మయ్య, మంటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో ఉన్న పెషేంట్లను

వైద్యం ఎలా చేస్తున్నారో అడిగి తెలుసుకున్న...

ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





సుల్తానాబాద్ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేసి ఇన్ పేషెంట్,అవుట్ పేషంట్ వివరాలు అడిగి తెలుసుకొని అలాగే పేషెంట్లకు సరిపడా మందులు ఉన్నాయ లేదా అని ఆరా తీశారు. తదుపరి వైద్యం ఎలా చేస్తున్నారో ఆసుపత్రిలో ఉన్న పెషేంట్లను అడిగి తెలుసుకొని వ్యాధి గ్రస్తులకు మెరుగైన చికిత్సను అందించాలని డాక్టర్లకు సూచనలు అందించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సందర్శనలో భాగంగా ప్రధానంగా ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు, నర్సులు మరియు సిబ్బంది అవసరం ఉందని త్వరలోనే పూర్తిస్థాయిలో ఉండే విధంగా చూస్తామన్నారు. ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. వానాకాలం సీజన్లో దోమల వల్ల వైరల్ ఫీవర్, డెంగ్యూ, మలేరియా, టైఫాడ్ ,చికెన్ గున్యా, లాంటి వ్యాధులు విజృంభిస్తున్నాయని ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన నాణ్యమైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లకు ఎమ్మెల్యే సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తోటి సభ్యురాలికి ఆర్థిక సహాయం



ప్రజా గొంతుక ప్రతినిధి :శాయంపేట 03/09

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం లోని సాయిబాబా మహిళా పొదుపు సంఘం సభ్యురాలు వలపదాసు స్వరూప కుమారుడు ప్రశాంత్(26) ఇటీవల రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు విషయం తెలుసుకున్న మహిళా పొదుపు సంఘం సభ్యులు తోటి సభ్యురాలి కుటుంబాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ప్రశాంత్ చిత్రపటానికి నివాళులర్పించి పదివేల ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా సంఘం సభ్యులు చిందం నిర్మల, సామల కవిత, బాసని వనమాల, ధనలక్ష్మి, వంగాల రజిత, రాధాబాయి, శ్రీజ, రమ సభ్యులు పాల్గొన్నారు

## 20 సంవత్సరాల నుండి మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న శ్రీరామకోటి భక్త సమాజం




పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత: రామకోటి రామరాజు

గజ్వేల్ ప్రజా గొంతుక

మట్టి గణపతులను వాడి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిది అని మంగళవారం నాడు గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యకులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు పిలుపునిచ్చారుఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి మట్టి గణపతులను స్వయంగా తయారుచేసి భక్తులకు ఉచితంగా వినాయక చవితి రోజు అందిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం కూడా పర్యావరణాన్ని గురించి వివరించి, ప్రతి ఒక్కరికి మట్టి గణపతులను అందజేస్తున్నామన్నారు.ప్లాస్టరప్ ప్యారిస్ తో తయారైన విగ్రహాల వల్ల రసాయనాలు వెలుబడి పర్యావరణాన్ని కీడు చేస్తాయని,చెరువులో వేయడం వల్ల చేపలు, ఇతర జీవరాసులకు ముప్పు కలుగుతుందన్నారు. అందుకే మట్టి గణపతులే శ్రేయస్కరం అన్నారు. ఈ కార్యక్రమంలో రామకోటి తో పాటు వారి ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి నిధుల మంజూరు కోసం ఎమ్మెల్యేకు వినతి

వలిగొండ సెప్టెంబర్.3 .ప్రజా గొంతుక ప్రతినిధి



మండల పరిధిలోని వెలువర్తి గ్రామ అభివృద్ధికై నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి తన క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు హై స్కూల్ కు ప్రహరీ గోడ, మరియు స్వీపర్, అటెండర్ లను నియమించాల్సిందిగా, అదే విధంగా గ్రామం నుండి వివిధ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలని, గ్రామంలో వెయ్యి మీటర్ల సిసి రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని, గ్రామంలో తాగునీటి సమస్యను తీర్చడానికి నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నారీ ముత్యాలుకు 2 లక్షల 10వేల రూపాయల ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ కల్యూరి చంద్రయ్య, బైరు సైదులు గౌడ్, పిట్టల గణేష్, పరకాల ముత్యాలు, నారీ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

ప్రజా గొంతు న్యూస్ (ప్రతినిధి )సెప్టెంబర్ 3 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా( రామవరం)

టూటౌన్ పోలీసులు మరియు టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా కొత్తగూడెం టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామవరం ఏరియాలో నెహ్రూ బస్తీ లో పిడిఎస్ రైస్ అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం మేరకు రామవరంలోని నెహ్రూ బస్తీ కి చెందిన ఎస్.కె యాకూబ్ పాషా ఇంటి వద్ద ఏన్కూర్ మండలం, కేసుపల్లి గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులు పగడాల నరేష్,సిద్దల కాంతారావు,జెర్రిపోతుల హరీష్,మందనపు ఆదర్శ్, కేలోతు సక్రియ మరియు రామవరంకు చెందిన ఎస్కే యాకూబ్ పాషాలను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి ఒక అశోక్ లేలాండ్ వెహికల్ ట్రాలీ మరియు ఒక బొలెరో వ్యాన్ మరియు బలెనో కారుని స్వాధీనపరచుకోవడమైనది.57 క్వింటాళ్ల బరువు గల 114 పిడిఎస్ రైస్ బ్యాగులను స్వాదీనం చేసుకోవడమైనది.వాటి యొక్క విలువ సుమారుగా 1,48,200/- రూపాయలు ఉంటుంది.పీడియస్ బియ్యన్ని అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన నిందితులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరిగిందని కొత్తగూడెం 2టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్ కుమార్ వివరాలను వెల్లడించారు.



# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రాను విస్తరింపజేయాలి.

సెప్టెంబర్ 10 నుండి 17 వరకు జరిగే తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి.
వరదల వల్ల సర్వం కోల్పోయినరైతాంగాన్ని ప్రజానీకాన్ని ఆదుకోవాలి.
అంటు వ్యాధులు,విష జ్వరాల బారిప్రజా ఆరోగ్యాన్ని రక్షించాలి.
సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా స్థాయి విస్తృత సమావేశంలోసిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: హైడ్రాను హైదరాబాద్ కే పరిమితం చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా హైడ్రాను విస్తరింప చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోనిఎస్ఆర్ఎన్ గార్డెన్ లో నిర్వహించిన సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా విస్తృత సాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక గ్రామాలలోచెరువులు, కుంటలు అక్రమాలకు గురయ్యాయని వాటిని వెలికి తీసేందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో హైడ్రాను నిర్వహించాలనికాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగాసెప్టెంబర్ 10 నుండి 17 వరకు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ సాయుధం పోరాట వార్షికోత్సవ సభలునిర్వహిస్తున్నామన్నారుప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో శౌర్య యాత్ర తెలంగాణ సాయుధ పోరాట కేంద్రాల్లో నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టు లేనని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని ముస్లిం వ్యతిరేక పోరాటంగాబిజెపిచిత్రీకరిస్తుందన్నారు. నాడు తెలంగాణ సాయుధ పోరాటంలో రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వారిలో ముస్లింలు ముఖ్యమైన పాత్ర వశించారని అన్నారు. సాయిధ పోరాటాన్ని వక్రీకరించేందుకు బిజెపి కుట్రలు చేస్తుందని ఆ కుట్రలను ప్రజలంతా తిప్పి కొట్టాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నడిపే నైతిక అర్హత బిజెపికి లేదన్నారు.నాలుగు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురిసిన అత్యంత భారీ వర్షాల వల్ల ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో వరదలు సంభవించాయని దీని మూలంగా ప్రాణనష్టం, ఆస్తినష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 18 మంది మరణించారని అన్నారు. ఈ విపత్తులో వరద బాధితులను ఆదుకోవడానికి పార్టీ శ్రేణులు తక్షణమే కదిలి సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల కారణంగా అసంఖ్యాక ప్రజానీకం నిరాశ్రయులయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. చెరువులు, వాగులు కట్టలు తెగడంతో లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయని అన్నారు. రహదారులపైకి నీరు రావడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిందని పేర్కొన్నారు. వరదల కారణంగా అల్లాడిపోతున్న బాధిత ప్రజలను ఆదుకోవడానికి తక్షణమే ప్రభుత్వం అన్ని రకాల చర్యలనూ తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలో గండ్లుపడిన, కట్టలు తెగిన చెరువులతోపాటు దెబ్బతిన్న రహదార్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. భారీ వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను అంచనా వేసి నష్టపరిహారం చెల్లించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అంటు వ్యాధులు, విష జ్వరాల వారి నుండి ప్రజా ఆరోగ్యాన్ని రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ని ప్రకటించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. అంటు వ్యాధులు, విషజ్వరాలు ప్రబలి ప్రజలు రోగాల బారిన పడుతున్న వాటి నివారణకు చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని గత రెండు, మూడు నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాల మూలంగా ప్రజలుటైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు విష జ్వరాల బారిన పడి ఇబ్బందులు పడుతుంటే వాటిని పరిష్కరించవలసిన రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రులు మందులు, డాక్టర్ల, సిబ్బంది,కొరత తీవ్రంగా ఉందన్నారు. ప్రతి ఇంట్లోఒకరు జ్వరంతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విష జ్వరాలు, అంటూ వ్యాధుల బారి నుండి ప్రజా ఆరోగ్యాన్ని రక్షించడంలో వైద్య, ఆరోగ్యశాఖ మొద్దు నిద్రలో ఉందని విమర్శించారు. అంటూ వ్యాధులు,విష జ్వరాలు ప్రబలకుండా ఉన్నందుకు అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య చర్యలు వేగవంతం చేసి, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. అన్ని గ్రామాలకు పారిశుద్ధ్య నిధులు కేటాయించి వ్యాధులు ప్రబలకుండా ప్రతిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఖాళీగా ఉన్న డాక్టర్, స్టాఫ్ నర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. అన్ని జిల్లా కేంద్ర ఆస్పత్రులలో, పి హెచ్ సి సెంటర్లలో డెంగ్యూ నిర్ధారణ కిట్లను ఏర్పాటు చేయాలని కోరారు. డెంగ్యూ వల్ల మృతి చెందిన కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశం సందర్భంగా పార్టీ జెండాను సిపిఎం సీనియర్ నాయకులు జుట్టు కొండ వీరయ్య ఎగరవేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులునగారపు పాండుఅధ్యక్షతన జరిగిన ఈ విస్తృతస్థాయి సమావేశంలోసిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులునెమ్మాది వెంకటేశ్వర్లు,కోలిశెట్టి యాదగిరి,పారేపల్లి శేఖర్ రావు,మే ద ర మెట్ల వెంకటేశ్వరరావు, మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, కోటగోపి తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన పల్లా కిరణ్

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం





ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఉన్న పంపింగ్ వెల్ రోడ్, రామన్న పేట, జలగం నగర్ , ధంసలాపురం , అగ్రహారం కాలనీ మరియు పద్మావతి నగర్ ,మోతి నగర్ , బొక్కల గడ్డ,వెంకటేశ్వర నగర్ ప్రాంతాలలో నివసించే ప్రజలు మున్నేరు వరదల్లో చిక్కుకొని పలు కష్టాలతో ఇబ్బంది పడుతున్న వారికి తమ వంతు సహాయంగా పల్లా కిరణ్ కుమార్ అధ్వర్యంలో ఆహార పొట్లాలు, నీళ్ల బాటిళ్లు మరియు బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ధైర్యం కోల్పోయిన వారికి పల్లా కిరణ మనోధైర్యాన్ని నింపి ఆసరాగా ఉంటానన్నారు.

## ఏలాంటి ఆపద సమయాల్లోనైనా కొండా దంపతుల "ఇంటి తలుపులు ఎల్లవేళలా తెరిచే ఉంటాయి"

-మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు
వరంగల్, సెప్టెంబర్ 3 (ప్రజా గొంతుక):



హనుమకొండ రాంనగర్ లోని కొండా దంపతుల క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరిస్తూ.. ప్రజల సమస్యలను సావధానంగా వింటూ సంబంధిత శాఖల అధికారులతో అప్పటికప్పుడే ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. దీర్ఘకాలంగా వేచి చూస్తున్న తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడంతో ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఎలాంటి ఆపద సమయాల్లోనైనా ప్రజలకు ఎల్లవేళలా కొండా దంపతుల ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని కొండా మురళీధర్ రావు తెలిపారు. ఏ సమస్యలున్నా ప్రజలు ఎలాంటి పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చునని కార్యకర్తలకు నాయకులకు ఏ ఆపద వచ్చినా కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు ప్రజలకు మరోసారి స్పష్టం చేశారు.

## గణేష్ మండపం పెట్టాలంటే అనుమతి తప్పనిసరిగా పాటించాల్సిందే... సదాశివనగర్ ఎస్సై రంజిత్




ప్రజా గొంతుక కామారెడ్డి ప్రతినిధి /సదశివనగర్. సెప్టెంబర్. 03.24

కామారెడ్డి జిల్లాసదాశివ నగర్ మండలం లోని వివిధ గ్రామాల ప్రజలకు వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసేందుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి సదాశివనగర్ ఎస్సై రంజిత్ అన్నారు. ఈ సందర్భంగా సదాశివనగర్ ఎస్సై రంజిత్ మాట్లాడుతూ పలు గ్రామాలలో వినాయక మండపాలు ఏర్పాటు చేసేందుకు ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు %హ్ట్టుాం://ఒఒఒ.ఒజాశీశీఱఎ.్రశీజ.ఱఅ% సైట్లో అప్లై చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోసం పోలీస్ స్టేషన్ వద్ద నుండి సమాచారం తెలుసుకోగలరు.గణేశుడిని నిలబెట్టేవారు పాటించాల్సిన నిబంధనలు1. పోలీస్ పర్మిషన్ తప్పనిసరి.2. కరెంట్ కనెక్షన్ కోసం %ఱణ% అవసరం. విద్యుత్ అధికారుల పర్మిషన్ తప్పనిసరి.3. మండపాలతో రోడ్డు మొత్తం బ్లాక్ చేయొద్దు.4. %ణజ%లకు అనుమతి లేదు.5. సీసీ కెమెరాలు బిగించుకోవడం మేలు.6. ఫైర్ సేఫ్టీ కూడా తప్పక పాటించాలి. 7. పాయింట్ బుక్ కూడా ఏర్పాటు చేసుకోవాలి. 8. ఎలాంటి విద్యుత్ షాక్ తగలకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలి.9. వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని మండపాలు ఏర్పాటు చేస్తే బాగుంటుంది.శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని సదాశివ నగర్ పోలీసులువారి సూచన.

## 5 లక్షల రూపాయల బాధిత కుటుంబలకు ఎంపి తో కలిసి అందజేసిన ఎమ్మెల్యే విజయరమణా రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:







కాల్వశ్రీరాంపూర్ మండలంలో మంగళవారం మండల కేంద్రంలో వరద తాకిడికి బిల్ కలెక్టర్ చెప్పాల పవన్ మరియు కునారం గ్రామంలో చెరువులో పడి మృతి చెందిన మత్స్యకారుడు గోస్కుల కుమార్ మృతి చెందగా ఎంపి గడ్డం వంశీకృష్ణ తో కలిసి మృతుల కుటుంబాలను పరామర్శించి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి 5 లక్షల ఎక్స్ గ్రేషియ ప్రకటించడంతో ప్రభుత్వ ద్వారా ఆర్థిక సహాయం కింద రూపాయలు 5 లక్షలు మృతుని తల్లి స్వరూప కి మరియు కుమార్ కుటుంబ సభ్యులకు 5 లక్షల రూపాయల చెక్కులను పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ తో మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు అనంతరం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి తమవంతుగా ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ..ఈ రాష్ట్రంలో వరదల కారణంగా పంట భూములు, ఇండ్లు, ఇతర విపత్తులు జరిగిన సీఎం రేవంత్ రెడ్డి తో పాటు మా మంత్రులు మా ఎమ్మెల్యేలు స్పందించి స్వయంగా విపత్తులు జరిగిన చోటికి పోయి వారి బాధలు తెలుసుకుంటున్నారని అన్నారు. నేను కూడా పవన్ వరద తాకిడికి మృతి చెందిన రోజే మిర్జంపేట, కొత్త పెల్లి, తదితర గ్రామాలను సందర్శించి గ్రామస్తుల బాధలు తెలుసుకోవడం జరిగింది అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ వరదను రాజకీయం చేస్తుంది అన్నారు. బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల అధికారంలో ఉండగా పంటలు నష్టపోయిన ప్రాణాలు పోయిన ఎవరికీ ఒక్క రూపాయి ఇయ్యలేదు అన్నారు. బిఆర్ఎస్ చౌకబారు ప్రకటనలు మానుకోవాలని ఆయన అన్నారు. వరద తాకిడికి ఖమ్మం జిల్లా అతలాకుతుల మైతే మా మంత్రులతో పాటు సీఎం రేవంత్ రెడ్డి అక్కడే పడుకొని వారి సమస్యలను తెలుసుకుంటున్నారు అన్నారు. వరదల విపత్తుకు ప్రాణాలు నష్టపోతే గత ప్రభుత్వంలో నాలుగు లక్షలు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షలు పెంచింది అన్నారు. ప్రస్తుతం కురిసిన భారీ వర్షాలకు వ్యవసాయ భూములలో ఇసుక మీటలు వేసిన పొలాలు, పత్తులు నష్టం జరుగుతే సంబంధిత వ్యవసాయ అధికారుల ద్వారా సర్వే చేయించి ఎకరాకు పదివేల ఆర్థిక సహాయం ఇవ్వనున్నట్లు తెలిపారు. విపత్తులతో ప్రాణాలు పోతే పశువులకు 50,000 గొర్రెలు మేకలకు 5,000 ప్రభుత్వం ఇస్తుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తూ అధికారంలోకి వచ్చి సంవత్సరం కాకముందే ప్రజాదరణ పొందుతున్న ఈ ప్రభుత్వాన్ని చూసి బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేని తనముతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గారు జెర మా నల్లకుంటకు "బీటీ రోడ్డు వేయించండి"

నాణ్యతలేని నాసిరకం బీటీ రోడ్డు వేయించి చేతులు దులుపుకున్న గత బిఆర్ఎస్ ప్రభుత్వం
నిత్యం ప్రజా సేవ చేస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి బీటీ రోడ్డు వేయించాలని కోరుతున్న నల్లకుంట ప్రజలు
వరంగల్, సెప్టెంబర్ 03 (ప్రజా గొంతుక):



పరకాల నియోజకవర్గం సంగెం మండలం గుంటూరుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నల్లకుంట బీటీ రోడ్డు గుంటలు మరియు బురదమయంగా తయారుకావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నల్లకుంట ప్రజలు వివిధ అవసరాల నిమిత్తం గుంటూరుపల్లికి వెళ్ళాలంటే బురదలో నడవలేని పరిస్థితి నెలకొందని ప్రజలు ఆరోపిస్తున్నారు. వాహనదారులు ఏ గుంటలో పడి ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలో ఇటుక బట్టీల పరిశ్రమలు ఉండడంతో యజమానులు ట్రాక్టర్లలో ఇటుకలను తరలిస్తుండగా గుంటలు పడి ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు గుంతలలో వర్షపు నీరు చేరడంతో ప్రయాణికులు రోడ్డుపై వెళ్తున్న క్రమంలో జారీ పడి ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు జంకుతున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గత కాంట్రాక్టర్ నాణ్యత లేని బీటీ రోడ్డును నిర్మించారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చొరవ తీసుకుని బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని నల్లకుంట ప్రజలు కోరుతున్నారు. నల్లకుంటలో పూర్తిగా ఎస్సీ లు ఉండడంతో మమ్ములను పట్టించుకునే నాథుడే లేరని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. నిత్యం ప్రజాసేవ చేసే ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వెంటనే స్పందించి బీటీ రోడ్డును వేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## చైతన్య పెయింటర్స్ యూనియన్ కు "ఆర్థిక సహాయం"

-యూనియన్ రిజిస్ట్రేషన్ తదితర బలోపేతం కోసం రూ 5000/- ఆర్థిక సహాయం చేసిన
-కాంగ్రెస్ పార్టీ 65 డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోలేపాక అశోక్




వరంగల్, సెప్టెంబర్ 03 (ప్రజా గొంతుక):
హనుమకొండ జిల్లా 65వ డివిజన్ దేవన్నపేట గ్రామం లోని చైతన్య పెయింటర్స్ యూనియన్ వారికి రిజిస్ట్రేషన్ మరియు యూనియన్ బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ 65 డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోలేపాక అశోక్ రూ 5000/- ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అనంతరం అశోక్ మాట్లాడుతూ.. పెయింటర్స్ కార్మికులకు ఉపాధి కరువైందని అన్నారు. బీహార్ నుండి వలస వచ్చిన వారు సగం రేట్ కే పనులు కుదుర్చుకొని స్థానిక కార్మికుల కడుపు కొడుతున్నారని అన్నారు. బిల్డింగ్ యజమానులు దయచేసి స్థానిక కార్మికుల ఉపాధిని దృష్టిలో ఉంచుకొని స్థానిక కార్మికుల ద్వారానే పనులు చేయించుకోవాలని పోలేపాక అశోక్ ఒక ప్రకటనలో కోరారు. అదేవిధంగా ప్రతీ ఒక్క కార్మికుడికి లేబర్ కార్డు ఇప్పిస్తానని పెయింటర్ సభ్యులందరికీ హామీ ఇవ్వడం జరిగింది. పోలేపాక అశోక్ కు వర్దన్నపేట పెయింటర్స్ యూనియన్ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో దేవన్నపేట చైతన్య పెయింటర్స్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టిజి ఐసెట్ 2024 కౌన్సిలింగ్ "ప్రక్రియ ప్రారంభం"

–వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్

వరంగల్, సెప్టెంబర్ 03 (ప్రజా గొంతుక):



డిగ్రీ పూర్తి అయిన విద్యార్థులు ఎంబీఏ/ఎంసీఏ మొదటి సంవత్సరములో ప్రవేశం కొరకు కౌన్సిలింగ్ ప్రక్రియ గవర్నమెంట్ పాలిటెక్నిక్, వరంగల్ నందు మంగళవారం తేదీ 03-09-2024 నుండి ప్రారంభం అయింది. విద్యార్థులు ఈ అడ్మిషన్ ప్రక్రియ నందు ఎదురయ్యే సమస్యల నివృత్తి కొరకు ప్రభుత్వ పాలిటెక్నిక్, వరంగల్ హెల్ప్ లైన్ సెంటర్ ను సంప్రదించాలని ప్రిన్సిపాల్, డాక్టర్ బైరి ప్రభాకర్ తెలిపారు. టిజి ఐసెట్ 2024 ప్రవేశాలకై 01-09-2024 నుండి 08-09-2024 వరకు ఐసెట్ 2024 నందు క్వాలిఫై అయిన విద్యార్థిని, విద్యార్థులు సర్టిఫికెట్స్ ధ్రువీకరణ స్లాట్స్ ఎంచుకోవచ్చు. 03-09-2024 నుండి 09-09-2024 (07-09-2024 కాకుండా) వరకు ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు టిజి ఐసెట్ 2024 ప్రవేశాలకు సర్టిఫికెట్స్ ధ్రువీకరణ జరుగుతుంది. విద్యార్థిని, విద్యార్థులు తాము బుక్ చేసుకున్న స్లాట్ టైంకి ఎంచుకున్న సెంటర్ కు వెళ్లి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించుకోవాలి. విద్యార్థినీ, విద్యార్థులు తాము కోరుకున్న ఎం బిఎ/ఎంసిఎ ప్రోగ్రామ్ని ఎంచుకొని %స్త్రఅఎవ్.అఅఎ.అఅ షవఎంట్వ% ద్వారా ఆప్షన్స్ ని 04-09-2024 నుండి 11-09-2024 వరకు ఇచ్చుకోవచ్చు అని, ఆప్షన్స్ ను ఎంచుకొన్న విద్యార్థిని, విద్యార్థులకు తేదీ 14-09-2024 న సీట్ అలాట్మెంట్ జరుగుతుంది. సీట్ పొందిన విద్యార్థిని, విద్యార్థులు తేదీ 14-09-2024 నుండి తేదీ 17-09-2024 వరకు %ు+×జఙు.చీ×జ.×చీ షవఎంట్వ% ద్వారా ప్రవేశ రుసుము చెల్లించి సెల్ఫ్ రిపోర్ట్ చేయవలసి ఉంటుంది. సర్టిఫికెట్స్ ధ్రువీకరణకు హాజరయే విద్యార్థిని, విద్యార్థులు ఎస్సెస్సి, ఇంటర్మీడియట్ మెమో, 6వ తరగతి నుండి డిగ్రీ వరకు స్టడీ సర్టిఫికెట్, ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ , ఇన్కమ్ సర్టిఫికెట్, ఈడబ్ల్యూసి సర్టిఫికెట్ ఫర్ ద ఇయర్ 2024-25 మరియు క్యాస్ట్ సర్టిఫికెట్ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు ఒక కాపీ జిరాక్స్ సెట్ కూడా తమ వెంట తీసుకోని రావలసి ఉంటుంది. విద్యార్థిని, విద్యార్థులు తమ తల్లి తండ్రుల మొబైల్ నెంబర్ ను మాత్రమే సర్టిఫికెట్స్ ధ్రువీకరణ సమయంలో నమోదు చేయవలసి ఉంటుంది. ఆ మొబైల్ నెంబర్ కు మాత్రమే లాగిన్ ఐడి పంపటం జరుగుతుంది. వేరే ఇతర వ్యక్తుల మొబైల్ నెంబర్ ను వాడరాదు. విద్యార్థులు ఆప్షన్స్ ను చాలా జాగ్రత్తగా ఇచ్చుకోవాల్సి ఉంటుంది. వీలు అయినన్ని ఎక్కువ ఆప్షన్స్ ఇవ్వాలి. %ఖంవతీ-అ౨,ా్ఖుం౦ుశీతీ౨% ఇతరులకు ఇవ్వ కూడదు. మీ సేవ కేంద్రాలు / ఇంటర్నెట్ కేంద్రాలు మీ పాస్వర్డ్ ను ఎక్కడ రాయకుండా చూసుకోవాలని ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్, వరంగల్ ప్రిన్సిపాల్, డాక్టర్ బైరి ప్రభాకర్ తెలిపారు. మంగళవారం 200 మంది తమ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కి ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్, వరంగల్ కు వచ్చారని ప్రిన్సిపాల్, డాక్టర్ బైరి ప్రభాకర్ తెలిపారు.

# పంట రుణమాఫీ అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్




యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సిపిఎం చౌటుప్పల్ మండల జనరల్ బాడీ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జాంగిర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఏకకాలంలో రుణమాఫీ హామీని నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. గ్రామాలలో సర్వేల పేరుతో ప్రభుత్వ యంత్రాంగం కాలయాపన చేస్తున్నారని అన్నారు. గ్రామాలలో రైతులందరూ ఆందోళన గురౌతు ఉన్నారని అన్నారు.త్రిబుల్ ఆర్ బాధితులకు మార్కెట్ విలువ ప్రకారం బాధితులకు న్యాయం చేయాలని అన్నారు.సెప్టెంబర్ మాసంలో గ్రామ,మండల,జిల్లా నిర్మాణ మహాసభలకు పిలుపునిచ్చామని పార్టీ నిర్మాణం జరిగితే ప్రజా ఉద్యమాలకు వుతమిస్తాయని అన్నారు పార్టీ మహాసభల పేరుతో ప్రజల్లోకి చొచ్చుకెళ్లే ప్రయత్నం చేయాలని అన్నారు బలమైన ఉద్యమాలు నిర్వహించేందుకు మహాసభలు ఉపయోగపడతాయని పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మండల జనరల్ బాడీ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, గడ్డం వెంకటేశం, పార్టీ కార్యవర్గ సభ్యులు రాగిరు కిష్టయ్య, తడక మోహన్, చీరిక సంజీవరెడ్డి, పల్లె మధుకృష్ణ, కొండే శ్రీశైలం, చింతల సుదర్శన్, బోయ యాదయ్య,పొట్ట శ్రీను,బోదాసు వెంకటేశం, అంతటి అశోక్, జక్కిడి రమణారెడ్డి, ఎల్లమొని సంజీవ,కాశంవెంకటేశం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ సూత్రాలు పాటించండి హెల్మెట్లు ధరించండి

అప్రెంటిస్ ట్రైనీలకు ఏరియా వర్క్ షాప్ ఇంజినీర్ ల సూచన.



ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) సెప్టెంబర్ 3/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాలరీస్ వి కే వర్క్ షాప్ కొత్తగూడెం ఏరియా లో ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మధు కృష్ణ అధ్యక్షతన వర్క్ షాప్ డి వై ఎస్ ఈ ఇంజినీర్ లు శంకర్ , అనిల్ కుమార్ , ఏ ఉపేందర్ బాబు ముఖ్య అతిథులుగా హాజరు కాగా అప్రెంటిస్ ట్రెయినీలకు వర్క్ షాప్ లో రక్షణ గా పని చేయుటకు మరియు వ్యక్తిగత రక్షణ పాటిస్తూ ప్రమాదాల నివారణకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రక్షణ మరియు హెల్మెట్ ల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఇంజినీర్ లు మాట్లాడుతూ మనిషి యొక్క జీవితం చాల విలువైనది అని చిన్న చిన్న పొరపాట్ల వల్ల జీవితాలు పాడు చేసుకోకుండా రక్షణ పట్ల అనుక్షణం అప్రమత్తత ఉండాల్సిన అవసరం చాలా ఉంది అని తెలిపారు. వర్క్ షాప్ లోపల బయట కూడా రక్షణ సూత్రాలు ఖచ్చితంగా పాటిస్తూ ప్రయాణ సమయంలో విధిగా హెల్మెట్ , సీట్ బెల్ట్ ధరిస్తూ ప్రమాధరహితంగా ఉండాలని తద్వారా ఆక్సిడెంట్ ల వల్ల జరిగే దుష్పరిణామాలు జీవితాంతం అనుభవించకుండా నివారించవచ్చని భవిష్యత్ లో ఏదేని ఉద్యోగ అవకాశాలు వచ్చినప్పుడు శారీరకంగా దృఢంగా ఉండి మెడికల్ అన్ఫిట్ కాకుండా ఉద్యోగాలు సంపాదించి దేశానికి మంచి సేవ చేయాలని కోరారు. ఇంట్లో కుటుంబ సభ్యులు ఎన్నో కష్టనష్టాలు భరిస్తూ పిల్లలను పెంచి పోషించి ప్రయోజకులను చేయాలని కోరుకుంటారని కాబట్టి రక్షణ సూత్రాలు పాటిస్తూ హెల్మెట్ ధరిస్తూ వర్క్ షాప్ లో సేఫ్టీ గా పని చేస్తూ శిక్షణ పూర్తి అయ్యాక మంచి ఉద్యోగ అవకాశాలు సాధించి వారి యొక్క ఆశలను ఆశయాలను నెరవేర్చాలని అప్రెంటిస్ ట్రైనీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మధు కృష్ణ, ఐ ఎన్ టి యు సీ పిట్ కార్యదర్శి సత్తార్ పాషా, ఫోర్మన్ లు రమేష్, భాను చందర్ ఇన్చార్జి లు ఐమన్స్, యాకుబుద్దీన్ లు పాల్గొన్నారు.

# ఇబ్బందులు ఎదురైతే షీ టీంను సంప్రదించాలి మీ రక్షణ.. మా బాధ్యత...

పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :




రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని మహిళలు, బాలికల, విద్యార్థిని విద్యార్థుల భద్రతే షీ టీం లక్ష్యంగా పనిచేస్తునట్లు పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజీ ) తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ లో రెండు షీ టీం బృందాలు పని చేస్తున్నాయని షీ టీం ఆధ్వర్యంలో వివిధ ప్రదేశాలలో ,స్కూల్స్ ,కాలేజీ లలో ర్యాగింగ్/ఈవ్ టీజింగ్/పోక్సో/ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ /టి సేఫ్ అప్/ఆత్మహత్యలు/డ్రగ్స్ /బాల్య వివాహాలు/వరకట్నం చట్టాలపై, నూతన మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తునట్లు తెలిపారు. టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని, ఆన్లైన్,క్యూ ఆర్. కోడ్, వాట్సప్ ద్వారా కూడా స్వీకరిస్తారని తెలిపారు. మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. మహిళలు బాలికలు విద్యార్థులు షీ టీం సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన విద్యార్థినిలు, మహిళలు అత్యవసర పరిస్థితులలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం నెంబర్ 6303923700 కి కాల్ చేసి, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు.ఆగష్టు నెలలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం కి మొత్తం 09 పిర్యాదులు రావడం జరిగింది.అందులో 07 పిర్యాదులు పెద్దపల్లి మరియు మంచిర్యాల షీ టీం కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయడం జరిగింది. 02 పిటిషన్ లు పెద్దపల్లి, మంచిర్యాల షీ టీం వారికీ వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది . 01 పిర్యాదుకు సంబంధించి బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ కి తదుపరి విచారణ నిమిత్తం పంపించి విచారణ అనంతరం 01 ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగింది. 08 పిటిషన్ లో తల్లితండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 57 షీ టీం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందులో పెద్దపల్లి జోన్ పరిదిలో -28, మంచిర్యాల జోన్ పరిదిలో - 29 అదేవిధంగా 204 హాట్ స్పాట్స్ విజిట్ అందులో పెద్దపల్లి జోన్ పరిదిలో -114, మంచిర్యాల జోన్ పరిదిలో - 90 మరియు డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగిందని అన్నారు.

# పశువైద్యశాలలో విద్యుదాఘాతం చెలరేగిన మంటలు




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని పశువైద్యశాలలో విద్యుదాఘాతం కారణంగా పశువైద్యశాలలో విద్యుదాఘాతం చెలరేగాయి.కార్యాలయంలో వీఎస్ఏ సురేష్ పనుల్లో నిమగ్నమైన ఉండగా ఒక్క సారిగా స్విచ్ బోర్డు నుంచి మంటలు వ్యాపించి కార్యాలయంలో ఫైళ్ళకు మంటలు అంటుకున్నాయి. మంటలు ఆపే ప్రయత్నంలో మెయిన్ ఆఫ్ చేసినప్పటికీ ఆగకుండా మంటల చెలరేగాయి.వైద్యశాలలోని ద్రావణాలు ఉండటం తో మంటలు మరింత గా వ్యాపించాయి. మందులు ఇతరత్రా సామాగ్రి కాలిపోయింది.స్థానికులు పెద్ద ఎత్తున వైద్యశాలకు చేరుకొని మంటలు అదుపులోకి తెచ్చారు.సంఘటన స్థలానికి సీఐ రాజు వర్మ చేరుకుని ఘటనపై ఆరా తీశారు. ఈ ఘటనలో దాదాపు నాలుగు లక్షల మేర ఆస్తి నష్టంసంభవించింది. అని అంచనా వచ్చారు.

## రుణమాఫీ జాబితాలో పేరు ఉండి రేషన్ కార్డు లేని

# రైతుల నుండి వివరాలు సేకరణ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల మండలంలోని స్వాముల వారి లింగోటం మరియు తాళ్లసింగారం గ్రామంలో రుణమాఫీ జాబితాలో పేరు ఉండి రేషన్ కార్డు లేని రైతుల నుండి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి మండల వ్యవసాయ అధికారి , ముత్యాల నాగరాజు రుణమాఫీ ఆప్ లో ప్రత్యక్షంగా కుటుంబ సభ్యుల ఫోటోలు అప్లోడ్ చేయడం జరిగింది, మరియు వ్యవసాయ అధికారి మాట్లాడుతూ చౌటుప్పల్ మండలంలో 1623 దరఖాస్తులకు గాను ఇప్పటివరకు 424 దరఖాస్తులను అప్లోడ్ చేయడం జరిగిందని,మిగిలిన దరఖాస్తులను షెడ్యూల్ ప్రకారం త్వరలో పూర్తి చేస్తామని తెలియజేశారు. మరియు ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ తాళ్ల సింగారం గ్రామాన్ని సందర్శించి మాట్లాడుతూ జిల్లాలో 18072 దరఖాస్తులు ఉండగా ఇప్పటివరకు 5372 దరఖాస్తులు పూర్తి అయినవి అని మరియు మిగిలిన దరఖాస్తులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచన చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శంకరయ్య, కృష్ణ లావణ్య మరియు స్వాములవారి లింగోటం మరియు తాళ్ల సింగారం రైతులు పాల్గొన్నారు.

# హెడ్ మాస్టర్ లతో నిర్వహించిన లర్నింగ్ ఇంప్లిమెంట్ ప్రోగ్రాం లో



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కనీస అభ్యాసన సామర్థ్యం పెంపుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లాలోని బాలికల ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులకు, మండల విద్యాధికారులకు నిర్వహించిన లర్నింగ్ ఇంప్లిమెంట్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, హై స్కూల్ లెవెల్ ప్రతి విద్యార్థికి తరగతికి సంబంధించిన అభ్యసన సామర్థ్యాలు సాధించే విధంగా ప్రతి ఒక్క ఉపాధ్యాయులు కృషి చేయాలని దానికి ప్రధానోపాధ్యాయులు సహకరించాలని అన్నారువిద్యార్థులు దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసినప్పుడే ఉపాధ్యాయ వృత్తికి సార్ధకమని తెలిపారు. అలాగే పాఠశాలలలో జరుగుతున్న కరీకులర్ కో కరికులర్ యాక్టివిటీస్ పై ప్రత్యేక శ్రద్ధ వహించి స్కిల్ బేసిక్ ఎడ్యుకేషన్ మీద ఏకాగ్రత చూపాలని, పదవ తరగతి విద్యార్థుల కోసం అదనపు తరగతుల నిర్వహించి విద్యార్థులలో సందేహాలను నివృత్తి చేయాలని ఈసారి పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా అకడమిక్ అధికారి పీఎం షేక్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్.
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా



రాష్ట్రంలో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నందున రాష్ట్రంలో సమగ్ర కులగనణ చేపట్టి బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టమైన హామీ ఇచ్చినందున తక్షణమే సమగ్ర కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. కులగణన చేపట్టడానికి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 26ను విడుదల చేసి కులగణన చేపట్టడానికి రూ 150 కోట్ల బడ్జెట్ ను కూడా విడుదల చేసిందని గుర్తుచేశారు. కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచిన తర్వాతనే గ్రామపంచాయతీ, మండల, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన విజ్ఞప్తి చేశారు. కులగణన లేకుండా, బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే బీసీలు రాజకీయంగా తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలు స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం రావాలంటే జనాభా దామాషా ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని ఆయన కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు జరిగేవని కానీ తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం మూలంగా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 18 శాతానికి తగ్గాయన్నారు. బీసీలకు అన్యాయం చేసిన పాపానికి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదింపి, బీసీ కులగణన చేసి బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని బీసీలు విశ్వసించి రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొచ్చారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఓటర్ లిస్ట్ ఆధారంగా అదేవిధంగా ఇతరత్రా లెక్కల ఆధారంగా ఎన్నికలకు వెళితే న్యాయ పరమైన చిక్కులు ఏర్పడి బీసీ రిజర్వేషన్లు శాశ్వతంగా పెంచకపోయే ప్రమాదం ఉందన్నారు. బీసీ రిజర్వేషన్లు పెంచాలంటే శాస్త్రీయబద్ధంగా బీసీ కులాల లెక్కలు తీయాల్సిందేనని ఇందుకు ఒకటి రెండు నెలల్లోనే బీసీ కులగణన మొత్తం చేసే అవకాశం ఉందని తెలిపారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచకుండా ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీకి బడుగు బలహీన వర్గాల ప్రజలు ఓటు అనే ఆయుధంతో సరైన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, అనిల్ చెర్రీ తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజుకు చేరిన విద్యుత్ ఉద్యోగుల నిరసన.



-మెరిట్ కమ్ సీనియారిటీ రద్దు చేయాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన.
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

ఎస్ సి ఎస్ టి ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ హుజురాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జమ్మికుంట సబ్ డివిజన్లో పదోన్నతులలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ విధానానికి బదులు మెరిట్ కమ్ సీనియారిటీ విధానాన్నివిద్యుత్ శాఖ యాజమాన్యాలు అవలంబిస్తున్న తీరుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి రెండవ రోజు నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు మారపల్లి సంజీవరావు, సీనియర్ నాయకులు మహేశ, రవి,లింగాల కనకయ్య , ఈ ఆర్వో శ్రీనివాస్,దొడ్డే భాస్కర్, కోడం రాధాకృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.

# కామారెడ్డి జిల్లా 03-09-2024

బిక్కనూర్ మండలం రామేశ్వర్ పల్లి గ్రామంలో వర్షాలకు నీట మునిగిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీవారిని పరామర్శించి ఆర్థిక సాయం చేసి వారికి భరోసా ఇచ్చి నారుప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్. 03.24





షబ్బీర్ అలీ కామెంట్స్గత కెసిఆర్ ప్రభుత్వం అవినీతికి కక్కుర్తి పడి చెరువుల్లో ఎఫ్ టి ఎల్ భూముల్లో పేదలకు డబుల్ బెడ్ రూమ్ లు కట్టించి వారి ప్రాణాలతో చెలగాట మాడారువేలకోట్లతో ఫామ్ హౌస్ లు కట్టుకొని ప్రజలను మాత్రం నీటిలో ఉండేలా ఇండ్లు కట్టించారు నాణ్యత లేని ఇండ్లు కట్టి కాంట్రాక్టర్లు జేబులు నింపుకున్నారుగత సంవత్సరం సెప్టెంబర్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాకముందే రామేశ్వరపల్లిలో కట్టిన డబుల్ బెడ్రూం లు ప్రమాదకరంగా ఉన్నాయని మీడియా సాక్షిగా చెప్పాను ఈరోజు వారి ప్రాణాల పైకి వచ్చింది డబుల్ బెడ్ రూమ్లో ఉన్నవారికిప్రభుత్వ పాఠశాలలో తాత్కాలిక పునరావాసం కల్పించాం త్వరలో వారికి అధికారులతో మాట్లాడి వేరే స్థలాల్లో వారికి ఇల్లు కేటాయిస్తాంఇల్లు నీట మునిగిన వారికి తన సొంత గా ఆర్థిక సహాయం మరియు పండ్లు అందించారు వారికి బట్టలు మరియు అన్నం అందిస్తామన్నారుప్రకృతి విపత్తు జరిగిన సమయంలో పార్టీలకతీతంగా ప్రజల్లో ఉండాలి కానీ ఒకరేమో ఫామ్ హౌస్ లో ఉండి ఇంకొకరు విదేశాల్లో ఉండి విమర్శలు చేస్తున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు రోజుల నుండి ప్రజల్లో తిరుగుతూ వారి కష్టాలను తెలుసుకుంటూ వారిని ఆదుకునే ప్రయత్నం చేస్తున్నారు ప్రతి నాయకుడు తమ తమ నియోజకవర్గాల్లో తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రాంతాల్లో తిరుగుతూ వారికి ఆదుకుని వారికి అండగా ఉండాలని ముఖ్యమంత్రి. ఆదేశించారు.

# వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లకు ఓరెంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్



ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి )సెప్టెంబర్ 3 / భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్ మరియు డిపార్ట్మెంట్ లలో పనిచేస్తున్న వర్క్ మెన్ ఇన్స్పెక్టర్స్ కు ఈ పది రోజుల ట్రైనింగ్ ప్రోగ్రామ్ 2024 సెప్టెంబర్ 2 నుంచి 2024 సెప్టెంబర్ 12 గురువారం వరకు నిర్వహించనున్నారు. ప్రారంభ కార్యక్రమంలో ఏరియా జిఎం షాలేం రాజు మాట్లాడుతూ ఈ అవకాశమును సద్వినియోగం చేసుకొని ప్రమాదాలు లేకుండా కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తిని రక్షణతో బొగ్గు ఉత్పత్తి చేసి, రవాణా కు సహకరించవలసిందిగా ఆదేశించడం జరిగింది. మరియు ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం ఏరియా కు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తిని సాధించాలన్నారు. ఎస్ ఓ పి (సేఫ్టీ ఆపరేటింగ్ ప్రొసీజర్)/ సి ఓ పి (కోడ్ ఒఫ్ ప్రాక్టీస్) లను తప్పక పాటించాలని మరియు వారి దగ్గర పనిచేసే ప్రతి ఉద్యోగి కి తెలియజేస్తూ వాటిని అనుసరిస్తూ ఎటువంటి ఆక్సిడెంట్ జరుగకుండా రక్షణతో బొగ్గు ఉత్పత్తి/రవాణా కు సహకరించవలసిందిగా ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిఎం తో పాటు ఎస్.ఓ. టు జి.యం జీ.వి. కోటిరెడ్డి, ఎం.వి.టి.సి మేనేజర్ జి. లక్ష్మణ్, వి.టి.సి ఆఫీసర్ కలవల చంద్రశేఖర్, కొత్తగూడెం ఏరియా సేఫ్టీ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా ఎఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె.గట్టయ్య, ఐఎన్టియుసి నుండి సిహెచ్ రాజయ్య, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం బ్రాంచ్ సెక్రటరీ ఉపేందర్ బాబు, వి.టి.సి స్టాఫ్ మరియు శిక్షణకు వచ్చిన సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# కురిసిన వర్షానికి నష్టపోయిన వారిని పరామర్శించడం జరిగింది

హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్.
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీతోపాటు, పిట్టల వాడ, అంబేద్కర్ కాలనీ, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏరియా లో,16 వ వర్డ్ ,మోతుల గూడెం, కాలనీ లో గత రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలతో నీట మునిగిన ఇండ్లను హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ సందర్శించారు. వారి వెంట దేశిని స్వప్న కోటి వైస్ చైర్ పర్సన్ స్థానిక కౌన్సిలర్లు సాయిని రమ రవి శ్రీపతి నరేష్. పిట్టల శ్వేతా రమేష్. ఎలగందుల స్వరూప శ్రీహరి. దిడ్డి రాము. గుల్లి పుల్లమ్మ మొగిలి. బొంగోని వీరన్న. రవికంటి రాజు. పొన్నగంటి సారంగం. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ గూడెపు సారంగపాణి తో కలిసి పలువురు వరద భాదితులు పరామర్శించడం జరిగింది ఒడితల ప్రణవ్ బాబుకు వరద బాధితులు తమ సమస్యలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం వర్షాలు వచ్చాయంటే ఇంట్లోకి నీళ్లు వచ్చి వస్తువులన్నీ తడిచిపోతున్నాయని, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. ఎగువన ఉన్న మడిపల్లి, కొత్తపల్లి శ్రీరాములపల్లి ఏరియా నుండి వరద నీరు దిగువన ఉన్న హౌసింగ్ బోర్డ్ కాలనీలోకి వస్తున్నాయని . గతంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు వచ్చి వరద కాలువ నిర్మిస్తామని హామీ ఇచ్చారు తప్ప ఇప్పటివరకు పనులను ప్రారంభించలేదని కాలనీవాసులు ప్రణవ్ కు మొరపెట్టుకున్నారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి అండగా ఉంటుందని, వరద కాలువలు నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అందుబాటులో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు బాధితులకు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. కార్యక్రమంలో ఎర్రబెల్లి రాజేశ్వరరావు పుల్లూరి సదానందం ములుగురి సదయ్య పూదరి రేణుక శివ దీక్షిత్ పాతకాల అనిల్ సతీష్ రెడ్డి అజయ్ నవీన్ శ్రీనివాస్ అయోధ్య సలీం ముద్దమల్ల రవి చిన్నింటి నాగేందర్ పాపిరెడ్డి దొడ్డే రాజు దొడ్డే సదానందం అశోక్ యూత్ కాంగ్రెస్ నాయకులు సజ్జు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఐద్వా నూతన మండల కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండల అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా) నూతన అధ్యక్ష కార్యదర్శులుగా పూనెం కనకదుర్గ, మీడియం జయ లను మండల మహాసభ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటుగా 18 మందిని మండల కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులు కొమరం భద్రమ్మ, మడివి విజయలక్ష్మి, మడకం లక్ష్మి, శ్వేత, దేవి, పార్వతి, సుశీల, సోయం నాగమణి, గీతాలపాక అలివేలి, కొండమ్మ, సావిత్రి, శోభారాణి, సీతమ్మ, కాంతమ్మ, మడకం విజయలక్ష్మి,,కె. నాగమణి ఎన్నికయ్యారు.




# ఎల్ఐసి జమ్మికుంట శాఖ వారి ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి క్విజ్ పోటీలు చాలా ఉపకరిస్తాయని అటువంటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎల్. ఐ. సి శాఖ వారికి అభినందనలు తెలియజేస్తున్నాని . జమ్మికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) ప్రధానోపాధ్యాయులు డి.సుధాకర్ కొనియాడారు.. ఎల్ఐసి ని స్థాపించి 68 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో జమ్మికుంట మండల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులకు ఎల్ఐసి జమ్మికుంట శాఖ వారి ఆధ్వర్యంలో క్విజ్ పోటీల కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) ఆవరణంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ విక్టర్ ఇమ్మ్యానియల్, అసిస్టెంట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఇంద్రసేనారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొనగా జమ్మికుంట బ్రాంచ్ డి. ఓ ఈ.రాజేందర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో తెలంగాణ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానాన్ని పొందగా, ద్వితీయ స్థానాన్ని శ్రీ కాకతీయ హై స్కూల్, తృతీయ స్థానాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లి విద్యార్థిని విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు మర్రి అవినాస్, కె రవికుమార్ , చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రామారావుపేట, నందులచిలక గ్రామాలలో వైద్య శిబిరం



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలోని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల రామారావు పేట, నందులచిలక గ్రామాలలో నరసాపురం వైద్యాధికారి డాక్టర్ సుభాష్ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహించి, జ్వర పీడితులను గుర్తించారు. అనంతరం గ్రామాలలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాల్లో జ్వర పీడితులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా దోమల లార్వా ఉన్న నీటి నిల్వలను గుర్తించి, వాటిని తొలగించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సుభాష్ మాట్లాడుతూ నర్సాపురం ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గ్రామాలలో ప్రతిరోజు ఇంటింటి ఫీవర్ సర్వే చేస్తూ, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ఒక టీం గా ఏర్పడి, గ్రామ కార్యదర్శి సహాయ సహకారాలతో గ్రామాలలో బ్లీచింగ్ శానిటేషన్ పనులు కూడా చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్, సూపర్వైజర్లు, ఏఎన్ఎంస్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సకల దేవత జనులకు అధిపతి విఘ్నేశ్వరుడు

అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయం అర్చకులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు, వలివేటి వీరభద్ర శర్మ



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సకల దేవత ఘనులకు అధిపతి విఘ్నేశ్వరుడు అని శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయం అర్చకులు, ఉమ్మడి నల్గొండ జిల్లా అర్చక సంఘ అధ్యక్షులు వలివేటి వీరభద్ర శర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఈనెలలో వచ్చే ఏడో తారీఖున శనివారం వినాయక చవితి కలశ స్థాపన, ఈనెల 16న సోమవారం నిమజ్జనం ఏ కార్యాన్ని ప్రారంభించాలన్న తొలి పూజ గణనాధునికే ఆయన అనుగ్రహం పొందుతేనే అన్ని కార్యాలు జయం అవుతాయని, సాక్షాత్తు విధాత సైతం సృష్టి ప్రారంభించడానికి ముందు గణపతిని పూజించినట్లు ఋగ్వేదం చెప్తుందని తెలిపారు. అలాంటి వినాయకుడు పుట్టినరోజు అయిన భద్రపద మాస శుద్ధ చవితి రోజు నుంచి గణపతి నవరాత్రులు పూజించి అనంతరం చెరువులో నిమజ్జనం చేస్తారని ప్రతీతి. వినాయకుడికి ఉండ్రాలు పులిహోర పొంగళ్ళు చాలా ఇష్టం అని అన్నారు

# నాయి బ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలి



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)

ఆత్మకూరు మండల కేంద్రం లో నాయి బ్రాహ్మణులన సంక్షేమానికి 500 కోట్లు కేటాయించాలి నాయి బ్రాహ్మణులు కరోనా వచ్చినప్పటినుండి ఇప్పటివరకు వృత్తి నడవక నానా ఇబ్బందులు పడి మా వృత్తి లోనికి కార్పొరేట్ సెలూన్లు రాకుండా అడ్డుకట్ట వేయాలని నాయి బ్రాహ్మణ సంఘం ఆత్మకూర్ మండల అధ్యక్షుడు బొల్లెపల్లి శ్రీహరి అన్నాడు మాకు జీవో ఇవ్వాలని మా సంక్షేమానికి మా అభివృద్ధికి రుణాలు ఇవ్వాలని ఉచిత విద్యుత్తు బకాయిలను వెంటనే చెల్లించాలి భారీగా నష్టపోతున్న నాయి బ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలి, ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టించి డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలి ప్రభుత్వం మాకు 500 కోట్లు కేటాయించి వృత్తి శిక్షణ ఇవ్వాలి, మహిళలకు బ్యూటీ పార్లర్ శిక్షణ ఇవ్వాలి అప్పటి ప్రభుత్వ ఇస్తున్న లక్ష రూపాయల బిసి బందు వృత్తిదారులందరికీ ఇవ్వలేదు ఇప్పటికైనా ఈ ప్రభుత్వం బీసీ బందు ఇవ్వాలి 50 సంవత్సరాలు నిండిన వృత్తిదారులకు పింఛన్ ఇవ్వాలి, ప్రభుత్వం హాస్టల్ హాస్పటల్ పోలీస్ శాఖలో ఉద్యోగాలు భర్తీ చేయాలి, కళ్యాణ కట్టలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వం పరిమినెంట్ చేయాలి, తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఆర్టీసీ బస్టాండ్ లో కాంప్లెక్స్ లో బార్బర్ షాపు నెలకొల్పాలి, గ్రామీణ ప్రాంతాల్లో క్షవర వృత్తిదారులకు ప్రతి ఒక్కరికి ఐడెంటి కార్డు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బిక్షం మండల ప్రధాన కార్యదర్శి బండి నరేష్ కోశాధికారి రాచమల్ల కృష్ణ టౌన్ అధ్యక్షుడు రాచమల్ల బలరాం, ఏపూరి బుగ్గ రాములు, మునుగోటి అంజయ్య, రాచమల్ల రవి, రాచమల్ల నరసింహ, శ్రీను, నారాయణ బండి జమ్మయ్య జంపాల కృష్ణస్వామి జంపాల బుచ్చయ్య, రాచమల్ల మచ్చ గిరి తదితరులు పాల్గొన్నారు

## తూప్రాన్ బాయ్స్ రెసిడెన్షియల్ హాస్టల్ ప్రిన్సిపాల్ ని

# సస్పెండ్ చేయాలి.

జిల్లా ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రవీణ్ డిమాండ్.
పేరుకే రెసిడెన్షియల్ హాస్టల్ రౌడిజం చేస్తున్న విద్యార్థులు.
ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వల్లే రౌడీల మారుతున్న విద్యార్థులు.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 3 :



తూప్రాన్ టోల్గేట్ దగ్గర ఉన్న బాయ్స్ రెసిడెన్షియల్ హాస్టల్ ప్రిన్సిపాల్ ని కలెక్టర్ సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ తూప్రాన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కోరారు. ర్యాగింగ్ నిలయంగా తూప్రాన్ బాయ్స్ రెసిడెన్షియల్ హాస్టల్ మారిందని విద్యార్థులు క్రమశిక్షణ లేకుండా పోయారని దీనికి కారణం ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం అని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తూప్రాన్ డివిజన్ ఇంచార్జీ ప్రవీణ్ మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ విద్యార్థులను బూతులతో తిడుతున్నారని విద్యార్థులను పక్కదారి పట్టించేలా చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జూలై నెలలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జగన్ సందర్శించినప్పుడు అక్కడ ఉన్న ప్రిన్సిపాల్ మీకు ఎమ్ పని అంట్టు ఘాటుగా మాట్లాడారని సందర్శనలో చాలా సమస్యలు వచ్చాయని పిల్లలకు పౌష్టికాహారం పెట్టడం లేదని కుళ్ళిపోయిన కోడిగుడ్లతో విద్యార్థులకు పెడుతున్నారని బాత్రూంలు సరిగ్గా లేవని అక్కడ ఉన్న ఉపాధ్యాయులు క్రమశిక్షణలో లేరని ఆయన అన్నారు. కావున ప్రిన్సిపల్ ని కలెక్టర్ సస్పెండ్ చేయాలని ఆయన కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## గణేష్ మండపం పెట్టాలంటే అనుమతి పాటించాల్సిందే... సదాశివనగర్ ఎస్సై రంజిత్

ప్రజాగొంతుక కామారెడ్డి. ప్రతినిధి/సదశివనగర్.




కామారెడ్డి జిల్లాసదాశివ నగర్ మండలం లోని వివిధ గ్రామాల ప్రజలకు వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసేందుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి సదాశివనగర్ ఎస్సై రంజిత్ అన్నారు. ఈ సందర్భంగా సదాశివనగర్ ఎస్సై రంజిత్ మాట్లాడుతూ పలు గ్రామాలలో వినాయక మండపాలు ఏర్పాటు చేసేందుకు ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు %ఫ్రిజూం://ఉఉఫ్.ంజూశీశ్రీఅఎవ.న్రశీజ.అఅ% సైట్లో అప్లై చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోస పోలీస్ స్టేషన్ వద్ద నుండి సమాచారం తెలుసుకోగలరు. గణేశుడిని నిలబెట్టేవారు పాటించాల్సిన నిబంధనలు 1. పోలీస్ పర్మిషన్ తప్పనిసరి. 2. కరెంట్ కనెక్షన్ కోసం %ణణ% అవసరం. విద్యుత్ అధికారుల పర్మిషన్ తప్పనిసరి. 3. మండపాలతో రోడ్డు మొత్తం బ్లాక్ చేయొద్దు. 4. %ణజీ%లకు అనుమతి లేదు. 5. సీసీ కెమెరాలు బిగించుకోవడం మేలు. 6. ఫైర్ సేఫ్టీ కూడా తప్పక పాటించాలని. 7. పాయింట్ బుక్ కూడా ఏర్పాటు చేసుకోవాలి. 8. ఎలాంటి విద్యుత్ షాక్ తగలకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలి. 9. వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని మండపాలు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని సదాశివ నగర్ పోలీసులువారి సూచన.

# బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు స్వార్థ రాజకీయాలు మానుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేకమంది పైన దొంగకేసులు పెట్టి ఖమ్మం లో నియంత పాలన చేసింది ఎవరో ప్రతిఒక్కరికి తెలుసని ఖమ్మం లో ప్రభుత్వ భూములు ఖబ్జాలు చేసిన చరిత్ర బిఆర్ఎస్పార్టీ నాయకులది అని చర్ల మాజీ జడ్పీటీసీ ఇర్ప శాంత తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎలాంటి దాడులు చెయ్యదని అటువంటి సంస్కృతి బిఆర్ఎస్ పార్టీ వారికే ఉందని ఆమె తెలిపారు. పార్టీలో వారిలో వారికి వున్న వ్యక్తిగత విభేదాల కారణంగా ఒకరిపై ఒకరు దాడులు చేసుకొని ఉంటారని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజాధారణ పొందుతుంటే అది తట్టుకోలేని బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు కాంగ్రెస్ ప్రభుత్వం పైన బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆమె అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఖమ్మంలో దాడి చెయ్యడానికి, గొడవలు స్టష్టించింది ఎవరో ప్రతీ ఒక్కరికి తెలుసని, అప్పట్లో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు పైన దాడి కుట్రను భగ్నం చేశారని గుర్తు చేశారు. ఖమ్మం జిల్లాలో వచ్చిన వరదల సమయంలో తెలంగాణ రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రివర్యులు %ఆ% డిప్యూటీ సిఎం శ్రీ భట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖామంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ, చేనేత, సహకార శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు రాత్రింబవళ్ళు నిత్యం ప్రజలకు అందుబాటులో వుండి ప్రజలకు ధైర్యం చెబుతూ అహర్నిశలు కష్టపడ్డారు అని, నిరంతరం ప్రజా సమస్యలను పరిష్కరించే మంత్రులు దొరకడం మన ఉభయజిల్లాల అదృష్టం అని ఆమె కొనియాడారు.



# శిథిలావస్థలో ఉన్న ఇండ్లను స్వచ్ఛందంగా తొలిగించాలి

మున్సిపల్ చైర్ పర్సన్ మరియు కమిషనర్
ప్రజా గొంతు పెద్దపల్లి ప్రతినిధి:

గత రెండు మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల శిథిల వ్యవస్థలో ఉన్నటువంటి ఇండ్లను పట్టణ ప్రజలు స్వచ్ఛందంగా తీసివేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమత రెడ్డి మరియు కమిషనర్ ఆకుల వెంకటేష్ విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా 33వ వార్డులోని వైద్యుల చక్రపాణి కి సంబంధించిన శిథిలావస్థలో ఉన్నటువంటి ఇల్లు కూలిపోవడం జరిగిందని కొద్దిపాటి సమయంలో ప్రమాదం తప్పిందని ఎలాంటి ఆస్తి నష్టం ప్రాణనష్టం జరగలేదని అన్నారు అందువల్ల అటువంటి ఇండ్లు ఏమైనా ఉంటే మా మున్సిపల్ సిబ్బందికి గాని మా హెల్ప్ లైన్ నంబర్ 63031 27484 ఫోన్ చేసి తెలియజేసిన మున్సిపల్ జేసీబీ ద్వార కూల్చివేయడం జరుగుతుందని అన్నారు ఎలాంటి నష్టాలు జరగకుండా మా మున్సిపల్ వారికి సహకరించలని కోరారు అలాగే వర్షాల కారణంగా విషజ్వరాలు ప్రబలకుండా ఇంట్లో వర్షపునీరు నిల్వలేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ భూతగడ్డ సంపత్, టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్, మున్సిపల్ సిబ్బంది వెంకటేష్, శంకర్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ గురుకుల పాఠశాలలో తాత్కాలిక అధ్యాపకులను

# వెంటనే విధుల్లోకి తీసుకోవాలి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ఎస్సీ గురుకుల పాఠశాలలో పని చేస్తున్న తాత్కాలిక అధ్యాపకులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సోట కాశీ%శీ%, దళిత సంఘాల నాయకులు కుంద మల్లికార్జున్, చింతల రాజగోపాల్ ప్రభుత్వాన్ని కోరారు. అధ్యాపకులను తొలగించడం వల్ల వేలాది కుటుంబాలు రోడ్డున పడుతాయని అన్నారు. ప్రభుత్వం మరియు అధికారులు స్పందించి తాత్కాలిక అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. వెంటనే అధ్యాపకులను విధుల్లోకి తీసుకోవలని కోరారు.

# యు-డి ఈ ఎస్ ఈ పై శిక్షణా కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)



ఆత్మకూర్ (యం) మండల కేంద్రం లో ప్రాథమికా, ప్రాథమికోన్నత, ఉన్నత, ప్రయివేటు పాఠశాల ల ప్రధానోపాధ్యాయు లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూర్ యం నందు ఏర్పాటు చేయటం జరిగినది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి కురెళ్ళ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు యం. దామోదర్ మాట్లాడుతూ యు డి ఐ ఎస్ ఈ 2024-25 కు సంబంధించి అందరు ప్రధానోపాధ్యాయులు పాఠశాలకు సంబంధించిన విద్యార్థుల, ఉపాధ్యాయుల నమోదు మరియు పాఠశాల కు సంబంధించిన భౌతిక వసతులకు సంబందించి ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఆన్లైన్ లో నమోదు చేయాలని ప్రధానోపాధ్యాయు లను కోరడం జరిగినది.. యు డి ఎస్ ఈ కు ఆన్లైన్ కు సంబంధించి ప్రధానోపాధ్యాయులకు రిసోర్స్ పర్సన్ సిహెచ్ చిత్తరంజన్ గారు శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు యం. రత్నమాల, యం శ్రీధర్ రావు గారు, యం. పద్మ, కే .రమేష్, ఎల్ డి ఏ, యం. వెంకటేశ్వర్లు, సిఆర్పి. లు కే. సత్తయ్య, టి నర్సయ్య మరియు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## తోటి మిత్రుడి కుటుంబానికి హమాలి సంఘం తరపున ఆర్థిక సాయం

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



ఆత్మకూరు మండల కేంద్రంలోనిరుపేద కుటుంబానికి చెందిన హమాలి కార్మికుడు పంజాల .మల్లయ్య అనారోగ్యం వల్ల మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి శ్రీ రామలింగేశ్వర హమాలీ సంఘం తరపున ఆర్థిక సాయంగా 10000 రూపాయలు తోటి హమాలి కార్మికులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లోడి ఐలయ్య , పంజాల. వెంకటేశ్వర్లు, బత్తిని .నర్సయ్య ,బండా .శ్రీను ,లోడి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్ని ఉద్యమాల్లో మనం...మన ఉద్యమంలో ఎందుకు మౌనం.జాగో బీసీ.

ప్రభుత్వం వెంటనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి బీసీ సంఘం జాతీయ కార్యదర్శి డాక్టర్ ఉప్పు రవీందర్ పటేల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి
ప్రజా గొంతుక కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 03.24.



సందర్భంగా బీసీ సంఘం జాతీయ కార్యదర్శి డాక్టర్ ఉప్పు రవీందర్ పటేల్ మాట్లాడుతూఅప్పుడే పుట్టిన శిశువు కూడా ఏడ్చి తన ఆకలిని అమ్మకు తెలియజేస్తుంది. మరి ఈ దేశంలో ఈ రాష్ట్రంలో మెజారిటీ ప్రజలమైన బీసీలం మనం ఎందుకు ఇంకా ఎత్తాల్సినంత గొంతు ఎత్తట్లేదు!?బీసీ మేధావులు బీసీ సాహిత్యకారులు బీసీ టీచర్లు బీసీ జర్నలిస్టులు..అయ్యా!!ఎందుకు మీ గొంతులో ఇంకా బీసీ పలకట్లేదు!?మనవి కాని అన్ని ఉద్యమాల కోసం గొంతు కలిపి పిడికిలి బిగించిన మీ స్పిరిట్ ఎటు పోయింది!?తెలంగాణ రాష్ట్రాన్ని ప్రామాణికంగా తీసుకుంటే ఒక తరం విప్లవోద్యమాలకు ఇంకో తరం మొదటి దశ తెలంగాణ ఉద్యమానికి తమ సమయం జ్ఞానం ప్రాణాలిచ్చారు. ఆ తర్వాత తొలి దశ ఉద్యమ ఫలాలు అగ్ర వర్ణాలు అనుభవించాకా మోసపోయామని మనవారు గుర్తించారు. ఆ తర్వాత 90ల్లో వచ్చిన ప్రపంచీకరణ నేపథ్యం ఫలితంగా పత్తి రైతుల ఆత్మహత్యల్లో తనువు చాలించింది...భీమండి బొంబాయి వలసపోయింది మనవాళ్లే..ఉన్న కాస్త ఆసరా అయిన కుల వృత్తులను కోల్పోయింది మన బీసీలేబిఇలా నైజం రాజ్యంలో దొరల దోపిడీ పీడనలు ఎదుర్కోలేక సింగరేణికి వలసబాట పట్టిన మన బీసీలు ఆ తర్వాత ముంబాయి ఆఖరికి దుబాయి...ఇలా బ్రతుకు దెరువు కోసం మనవాళ్ళు పడని పాట్లు లేవు.కానీ ఒక్కసారైనా ఈ దేశం మనది..ఈ రాష్ట్రం మనది..ఇవి మనం ఓట్లు వేస్తే గద్దెనెక్కిన ప్రభుత్వాలు అనే సోయి పోరాట స్ఫూర్తి మనకెందుకు కలగట్లేదు!!?అంత దాకా ఎందుకు తెలంగాణ మలిదశ ఉద్యమంలో బరిగీసి కొట్లాడి తనువు చాలించిన శ్రీకాంతాచారి మొదలు గవిచర్లలాంటి మారుమూల ప్రాంతంలో జై తెలంగాణ అంటూ తనువు చాలించిన ముదిదే రాజు వరకు అమరులైంది 90శాతం బీసీ బిడ్డలే.ఇలా ఈ అరవై డెబ్భై సంవత్సరాల్లో విప్లవాల పేరిట ఉద్యమాల పేరిట ప్రపంచీకరణ పేరిట ప్రత్యేక రాష్ట్రం పేరిట అన్ని ఉద్యమాల్లో త్యాగం చేసింది బీసీ బిడ్డలే.మరి మనవి కాని ఉద్యమాల్లో పాల్గొని ఆడి పాడి రాసి బరిగీసిన మనం మనదైన బీసీ ఉద్యమం కోసం ఎందుకు ఇంకా రావాల్సినంతగా ముందుకు రావట్లేదు!?ప్రతీ రోజూ ప్రపంచంలో ఉన్న అన్ని వార్తలను రాసే బీసీ జర్నలిస్టులు బీసీ వార్తలను ఎందుకు రాయరు!? చాయి హోటల్ కాడ ఇస్త్రీ డబ్బల కాడ కల్లు మండువల కాడ లోకంలో ఉన్న అన్ని ముచ్చట్లు మాట్లాడే బీసీలు తమకు జరుగుతున్న అన్యాయం గురించి ఎందుకు నోరు విప్పరు!?వాట్సాప్ లల్లో దేశం గురించి ధర్మం గురించి పాకిస్తాన్ బాంగ్లాదేశ్ గురించి హీరోల ఇకమతులు బడా బాబులు బాగోతాల గురించి అన్నింటికి అన్ని పూస గుచ్చినట్టు విశ్లేషణ చేసే మన బీసీ అన్నలు తమ్ముళ్ళు అయ్యా!! ఎందుకు ఏండ్లకేండ్లుగా మన బ్రతుకులు ఇలానే ఎందుకు ఉన్నాయని మీరెందుకు ఒక్కసారైనా ఆలోచించట్లేదు.ముఖ్యంగా బీసీ ఉద్యోగులు మీపైన మరింత భాధ్యత ఉన్నది..తెలంగాణ కోసం పెన్ డౌన్ అని పిలుపునిచ్చిన మీరు మన బీసీ ఉద్యమం కోసం పెన్ డౌన్ గన్ డౌన్ అని ఎందుకు పిలుపునివ్వడం లేదు. ఏ సమోహంలోనైతే ఆ సమూహంలో ఎదిగిన విద్యావంతులు మౌనం వహిస్తారో ఆ సమాజం అంధకారంలోకి నెట్టి వేయబడుతుంది. బీసీ విద్యావంతుల మౌనం అది మొత్తం బీసీ సమాజానికే తీరని శాపం. రండి నోరు విప్పండి. బీసీ జర్నలిస్టులారా మీరు మీ కలాలకు పదును పెట్టండి. బీసీ సాహిత్యకారులారాబి సాహిత్యంలో మెజారిటీ రాత రాసింది మనమే.. అగ్రవర్ణ పేదల కోసం రాసాం... సంస్కృతి సాంప్రదాయాల కోసం రాశాం..దేశం కోసం ధర్మం కోసం రాష్ట్రం కోసం రాశాం..పద్యం వచనం కథ నవల అన్ని రాశాం.. ఎస్సీ ఎస్టీ అగ్రవర్ణాల కోసం రాశాం. విప్లవోద్యమాల కోసం రాశాం అభ్యుదయ మొదలు ఆధునిక సాహిత్యం వరకు అన్ని ప్రక్రియలు అందరి కోసం రాశాం. అయితే అందరి కోసం రాసిన మనకోసం ఎవరు ఎందుకు రాయడం లేదు అర్థం చేసుకోండి.. మనకోసం మనం రాసుకోవాల్సిన సందర్భాన్ని గుర్తించండి. ఇక అన్ని పోరాటాలు ముగిశాయి.. వెలమలకు అధికారం కట్టబెట్టాం రెడ్లకు అధికారం కట్టబెట్టాం కమ్మలకు అధికారం కట్టబెట్టాం ఇక మనవి కాని మనకి సంబంధంలేని అన్ని పోరాటాలు అయిపోయాయి. అన్ని త్యాగాలు కూడా ముగిశాయి.మిగిలింది ఒక్కటే మన పోరాటం మన బీసీ పోరాటం..బిసి జన గణన బీసీ దామాషా వాటా సాధన అభివృద్ధి సంక్షేమ ఫలాల్లో బిసి జనాభా దామాషా ప్రకారం వాటా బీసీ రాజ్యాధికారం సాధించే దిశగా బీసీ రాజకీయ రిజర్వేషన్ల సాధన.ఇక ఏ పోరాటాలు లేవు కేవలం ఒక్క పోరాటమే బీసీ పోరాటమే ఉంది ఇది నాణ్యమైన శాస్త్రీయమైన పోరాటం మనము ఎవరి వాటా గుంజుకోవట్లేదు మేము ఎంతమందిమో మాకు అంత వాటా రావాలని అడుగుతున్నాం భారతదేశంలో తెలంగాణ రాష్ట్రంలో అత్యంత న్యాయమైన డిమాండ్ బిసి డిమాండ్.. జై బీసీ జాగో బీసీ డాక్టర్. ఉప్పు రవీందర్ పటేల్ బి.సి సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి .సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్. శ్రీ మల్లికార్జున స్వామి అఖిలభారత మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్రం ట్రస్టు కొమురవెల్లి చైర్మన్

## వరదల వల్ల సర్వం కోల్పోయిన రైతాంగాన్ని ప్రజానీకాన్ని ఆదుకోవాలి

సెప్టెంబర్ 10 నుండి 17 వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు
వారోత్సవాలను విజయవంతం చేయాలి
మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు,వరదల వల్ల సర్వం కోల్పోయిన రైతాంగాన్ని ప్రజానీకాన్ని ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే,సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం జిల్లాకేంద్రంలోని ఎస్ఆర్ఎన్ గార్డెన్ లో నిర్వహించిన సిపిఎం జిల్లా విస్తృత సాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రాష్ట్ర వ్యాప్తంగా అనేక గ్రామాలలో చెరువులు, కుంటలు అక్రమాలకు గురయ్యాయని, వాటిని వెలికి తీసేందుకు అన్ని గ్రామాలలో హైడ్రాను నిర్వహించాలని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 10 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో శౌర్య యాత్ర తెలంగాణ సాయుధ పోరాట కేంద్రాల్లో నిర్వహిస్తున్నామన్నారు.తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నడిపే హక్కు బిజెపికి లేదన్నారు.రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల వల్ల ఉమ్మడి నల్గొండ జిల్లాలో వరదలు సంభవించాయని, దీని మూలంగా ప్రాణనష్టం, ఆస్తినష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.వరద బాధితులను ఆదుకోవడానికి పార్టీ శ్రేణులు తక్షణమే కదిలి సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.వరదల కారణంగా అల్లాడిపోతున్న బాధిత ప్రజలను ఆదుకోవడానికి తక్షణమే ప్రభుత్వం అన్ని రకాల చర్యలను తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. అంటువ్యాధులు ప్రబలే అవకాశాలున్నందున వాటి నివారణకు తాత్కాలిక వైద్యశిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రంలో గండ్లుపడిన, కట్టలు తెగిన చెరువులతోపాటు దెబ్బతిన్న రహదార్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. భారీ వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను అంచనా వేసి నష్టపరిహారం చెల్లించి తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశం సందర్భంగా పార్టీ జెండాను సీనియర్ నాయకులు జుట్టుకొండ వీరయ్య ఎగరవేశారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నగారపు పాండు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరి,పారేపల్లి శేఖర్ రావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, కోటగోపి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలను నేపథ్యంలో ప్రజల ప్రభుత్వంగా ఉండండి.

జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి గంగాధర్.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 3:



మెదక్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో నగరాలు, పట్టణాలు, గ్రామాలు, జాతీయ రహదారులు జలమయమైన పరిస్థితుల నేపథ్యంలో, ప్రజలందరూ జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అత్యవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకు రావద్దని, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్, ప్రజలకు భారీ వర్షాలు నేపథ్యంలో ఏదైనా సమస్య ఉంటే అధికారులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

## సంక్షేమ పథకాలు బోర్డు ద్వారానే అమలు చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం వాడుకున్న 1350 కోట్లు బోర్డులో జమ చేయాలిఇన్సూరెన్స్ కంపెనీల టెండర్ల ప్రక్రియ వెంటనే రద్దు చేయాలి
సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు డిమాండ్
ప్రజా గొంతుక సెప్టెంబర్ 3 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి



ములకలపల్లి మండలంలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు బోర్డు ద్వారానే అమలు చేయాలని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తాసిల్దార్ పుల్లారావు కు మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ బోర్డు ద్వారా భవన నిర్మాణ కార్మికులకు అమలు అవుతున్న నాలుగు రకాల సంక్షేమ పథకాల అమలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించేందుకు కార్మిక శాఖ ద్వారా ప్రభుత్వం పిలిచిన టెండర్లు ప్రక్రియను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.54 వృత్తులు చేస్తున్న 25 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఇతర నిర్మాణ రంగ అనేక చేతివృత్తులు చేస్తున్నారని సంక్షేమ బోర్డులో రాష్ట్రంలో 15 లక్షల మందిని మాత్రమే సంక్షేమ బోర్డులో రెన్యువల్ చేస్తున్నారని అన్నారు.గత రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డులో ని ఉన్న 1350 కోట్ల నిధులను ఇష్టం వచ్చినట్లు ఇతర పథకాలకు దారి మళ్లించి కార్మికులకు అన్యాయం చేసిందని తెలిపారు.కేంద్రం బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోట్లు తెచ్చి 1996 కేంద్ర చట్టం ద్వారా ఏర్పడిన రాష్ట్రాల సంక్షేమ బోర్డులను నీరుగారిస్తుందని అన్నారు.గత ప్రభుత్వం ప్రకటించిన మోటార్ సైకిల్ స్కీమును అమలు చేయాలని డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న అన్ని రకాల క్లైమ్స్ ను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రమాద బీమా పరిహారం 10 లక్షల కు సహజ మరణానికి 5 లక్షలకు పరిహారం పెంచాలని డిమాండ్ చేశారు.వివాహ,ప్రసూతి కానుకలను లక్ష రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు పోక్కిలి దానియేలు,కోడిమే వీరభద్రం,కోడిమే నరసింహారావు,పోడియం రామ్మూర్తి,రాముడు,నాగరాజు,పొట్టి, శ్రీరాములు,రవి,శ్రీను,భీముడు,తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన డబుల్ బెడ్ రూమ్



ఇళ్లను పరిశీలించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ.
ఆర్థిక సాయం చేసి వారికి భరోసా ఇచ్చి నారు
షబ్బీర్ అలీ కామెంట్స్



గత కెసిఆర్ ప్రభుత్వం అవినీతికి కక్కుర్తి పడి చెరువుల్లో ఎఫ్ టి ఎల్ భూముల్లో పేదలకు డబుల్ బెడ్ రూమ్ లు కట్టించి వారి ప్రాణాలతో చెలగాట మాడారువేలకోట్లతో ఫామ్ హౌస్ లు కట్టుకొని ప్రజలను మాత్రం నీటిలో ఉండేలా ఇండ్లు కట్టించారు ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి /భిక్కనూర్.సెప్టెంబర్. 03.24.నాణ్యత లేని ఇండ్లు కట్టి కాంట్రాక్టర్లు జేబులు నింపుకున్నారుగత సంవత్సరం సెప్టెంబర్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాకముందే రామేశ్వరపల్లిలో కట్టిన డబుల్ బెడ్రూం లు ప్రమాదకరంగా ఉన్నాయని మీడియా సాక్షిగా చెప్పాను ఈరోజు వారి ప్రాణాల పైకి వచ్చింది డబుల్ బెడ్ రూమ్లో ఉన్నవారికిప్రభుత్వ పాఠశాలలో తాత్కాలిక పునరావాసం కల్పించాం త్వరలో వారికి అధికారులతో మాట్లాడి వేరే స్థలాల్లో వారికి ఇల్లు కేటాయిస్తాంఇల్లు నీట మునిగిన వారికి తన సొంత గా ఆర్థిక సహాయం మరియు పండ్లు అందించారు వారికి బట్టలు మరియు అన్నం అందిస్తామన్నారు ప్రకృతి విపత్తు జరిగిన సమయంలో పార్టీలకతీతంగా ప్రజల్లో ఉండాలి కానీ ఒకరేమో ఫామ్ హౌస్ లో ఉండి ఇంకొకరు విదేశాల్లో ఉండి విమర్శలు చేస్తున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు రోజుల నుండి ప్రజల్లో తిరుగుతూ వారి కష్టాలను తెలుసుకుంటూ వారిని ఆదుకునే ప్రయత్నం చేస్తున్నారు ప్రతి నాయకుడు తమ తమ నియోజకవర్గాల్లో తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రాంతాల్లో తిరుగుతూ వారికి ఆదుకుని వారికి అండగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించిన ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు సెప్టెంబర్ 3: వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వల్ల జల వనరులు కాలుష్యానికి గురవుచు న్నాయని, అందుచే కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు లతో కలసి త్వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఈ సంవత్సరం, పర్యావరణం పై అవగాహన కల్పించేందుకు, మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాల ను ఎర్పాటు చేసుకోని, పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమా లలో భాగాంగ 8 అంగుళాల మట్టి గణపతి లను అందించి, పర్యావరణంపై అహగహన కార్యక్రమాలను తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారిచే నిర్వహంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అవగాహన కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తం గా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శన ద్వారా పర్యావరణ సందేశంలతో ప్రదర్శన, ప్రచార కార్యక్రమాలు చేపట్టేందుకు కాలుష్య నియంత్రణ మండలి సిద్ధమౌతుందన్నారు.చెరువుల్లో మట్టి మేటలని తొలిగించటానికి చెరువులో స్వచ్ఛత కాపాడటానికి వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తులు నడుము బిగించాలాని మట్టి తో వినాయక విగ్రహాలు తాయారు చేసి భక్తితో చెరువులోకి చేర్చొచ్చని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రతి జిల్లాకు 2000 వేల మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కావున మట్టి విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారి ఎం సుభాష్ నాయక్, కలెక్టరేట్ కార్యాలయ ఏ.ఓ. రాజ్ కుమార్, ఎస్సి కార్పొరేషన్ ఈ డి తుల రవి, డి పి ఆర్ ఓ రఫిక్ పాల్గొన్నారు.

ఓదెల రైల్వే స్టేషన్లో పలు రైళ్ల హాల్టింగ్ కోసం కృషి చేసిన పార్లమెంట్ సభ్యులు యంగ్ డైనమిక్ లీడర్ గడ్డం వంశీకృష్ణ మొట్టమొదటిసారిగా ఓదెల మండలానికి విచ్చేసిన సందర్భంగా వారిని ఓదెల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అల్లం సతీష్ శాలువాతో ఘనంగా సన్మానించారు.



# రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి.

–సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: అంటు వ్యాధులు, విష జ్వరాల బారి నుండి ప్రజలను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు.మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన సిపిఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆమె మాట్లాడుతూ అంటు వ్యాధులు, విషజ్వరాలు ప్రబలి ప్రజలు రోగాల బారిన పడుతున్న, వాటి నివారణకు చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు.గత రెండు, మూడు నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాల మూలంగా ప్రజలు టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు విష జ్వరాల బారిన పడి ఇబ్బందులు పడుతుంటే వాటిని పరిష్కరించాల్సిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు, డాక్టర్ల, సిబ్బంది కొరత తీవ్రంగా ఉందన్నారు.ప్రతి ఇంట్లో ఒకరు జ్వరంతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విష జ్వరాలు, అంటూ వ్యాధుల బారి నుండి ప్రజా ఆరోగ్యాన్ని రక్షించడంలో వైద్య, ఆరోగ్యశాఖ విఫలమైందని విమర్శించారు.అంటు వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా ఉన్నందుకు అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య చర్యలు వేగవంతం చేసి, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. పిహెచ్సి లలో 24 గంటలు వైద్యం అందేలా చూడాలన్నారు.అన్ని గ్రామాలలో వైద్య, ఆరోగ్య సిబ్బందిని పంపించి సంచార వైద్య బృందాల ద్వారా ప్రజలందరికీ వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు.అన్ని గ్రామాలకు పారిశుద్ధ్య నిధులు కేటాయించి వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఖాళీగా ఉన్న డాక్టర్, స్టాఫ్ నర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు.అన్ని జిల్లా కేంద్ర ఆస్పత్రులలో, పిహెచ్ సి సెంటర్లలో డెంగ్యూ నిర్ధారణ కిట్లను ఏర్పాటు చేయాలన్నారు.డెంగ్యూ వల్ల మృతి చెందిన కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాల్సిందే



జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి స్వామి
వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ సమగ్ర కులగనన స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పిస్తామని ఎలక్షన్ మేనిఫెస్టోలో పొందుపరిచిన పార్టీ అధికారంలోకి వచ్చి 8 నెలల గాడుస్తున్న ఇంతవరకు ఎటువంటి స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ చేస్తామని చెప్పిన ఇంతవరకు అమలుపరచడం లేదు కాంగ్రెస్ పార్టీపై నిరసనగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమానికి తేదీ 6-09- 2024 రోజు విజయవంతం చేయాలని వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది అన్ని కుల సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు ముకుంద నాయుడు, సురేష్ యాదవ్, రవి గౌడ్,తిరుమలాపూర్ బాలు, జాఫర్ సందీప్ పాల్గొన్నారు

## రేషన్ కార్డ్ లేనందున రుణమాఫీ కానీ రైతుల వివరాలను నమోదు



ప్రజాగొంతుక,చౌడాపూర్:మండల పరిధిలోని మరికల్ రైతు వేదిక క్లస్టర్లో మంగళవారం రోజున రేషన్ కార్డ్ లేనందున రుణమాఫీ కానీ రైతుల వివరాలను నోడల్ అధికారి విశ్వనాథ్,మరికల్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి భావన ఆధ్వర్యంలో నమోదు ప్రక్రియను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డు లేనందున రుణమాఫీ కానీ అర్హత కలిగిన రైతులందరూ దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు.

నమోదు కు కావలిసిన పత్రాలు

1. రైతు ఆధార్ కార్డు
2. రైతు రుణ మాఫీ బ్యాంక్ బుక్ కాపీ
3. కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు కాపీలు
4. రుణ మాఫీ ధృవీకరణ పత్రం.

రుణం తీసుకున్న రైతు తప్పని సరిగా రావాలి.మొబైల్ యాప్ లో వచ్చిన రైతు ఫోటో ను నోడల్ అధికారి తో కల్పి అప్లోడ్ చేయాల్సి ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లో రైతులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య ఆసుపత్రి

### శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయాలి



వనపర్తి స్థానిక శాసన సభ్యులు తూడిమేఘారెడ్డి
వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక

సెప్టెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహా చేతుల మీదుగా వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్య ఆసుపత్రి శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయాలని వనపర్తి స్థానిక శాసన సభ్యులు తూడిమేఘారెడ్డి సూచించారు మంగళవార వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురాభి తో కలిసి మర్రికుంట వద్ద నూతనంగా నిర్మిస్తున్న వైద్య కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వనపర్తి శాసన సభ్యులుతూడిమేఘారెడ్డి ప్రసంగిస్తూ సెప్టెంబర్ 9వ తేదీన వనపర్తి జిల్లా కు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహా పర్యటించి వైద్య కళాశాల పక్కనే 602 పడకల ప్రభుత్వ వైద్య ఆసుపత్రికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఇందుకు భవన నిర్మాణం జరిగే చోట స్థలం చదును చేసి శిలాఫల్కం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆర్ ఆర్ బి కళాశాల భవన గుత్తెదారులకు సూచించారు. అంతకుముందు వైద్య కళాశాల పనుల పురోగతి పై సమీక్షించారు. వైద్య కళాశాల నిర్మాణానికి నిధుల కొరత లేదని ఇటీవల పెండింగ్ బిల్లు మొత్తం చెల్లించడం జరిగినందున త్వరగా పూర్తి చేయాలని గుత్తెదారులను ఆదేశించారు

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి





వినాయక మండపాలు ఏర్పాటు చేయువారు ప్రతి గణేషుని వివరాలు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి
కుల్కచర్ల ఎస్ఐ. అన్వేష్ రెడ్డి

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఉమ్మడి కుల్కచర్ల మరియు చౌడపూర్ మండలాలకు సంబంధించి పీస్ మీటింగ్ కుల్కచర్ల ఎస్సై ఎస్ అన్వేష్ రెడ్డి ఆధ్వర్యంలో విజయ్ చంద్ర ఫంక్షన్ లో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల ముఖ్య నాయకులు, యువజన సంఘాలు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరపాలని,కుల మతాలకు అతీతంగా శాంతియుతంగా భక్తి భావంతో నిర్వహించుకోవాలని సూచించారు. కరెంటు విషయంలో వినాయక నిమర్జనం చేసేటప్పుడు చిన్నపిల్లలు ట్రాక్టర్లు,ఎక్కేటప్పుడు జాగ్రత్త వహించాలి.గ్రామాలలో గణేష్ ఐదొల్స్ సంబంధించిన సమాచారంను లింక్ లో నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల మత పెద్దలు మరియు డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భీమిరెడ్డి, మాజీ ఎంపీపీ పడమటి అంజయ్య గౌడ్,బిజెపి మండల అధ్యక్షులు సురేష్,కాటన్ పల్లి అంజయ్య, గాదె మైపాల్,చిగిరి రాములు, పిఎన్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేంద్ర గౌడ్, గుండుమల్ల రాజేశ్వర్, రామచంద్రయ్య,సంతోష్,వినోద్, అంజిలయ్య మరియు యువజన సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నీటి విడుదల

–
రాష్ట్ర ఐ.టి., పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు
ప్రజా గొంతుక న్యూస్ / మంచిర్యాల నియోజకవర్గం /హాజీపూర్



ప్రస్తుత భారీ వర్షాల నేపథ్యంలో మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలంలో గల శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు లోకి చేరుతున్న వరద నీటిని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దిగువ ప్రాంతాలకు ప్రణాళిక బద్ధంగా విడుదల చేయడం జరుగుతుందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాసులు, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల కలెక్టర్లు కుమార్ దీపక్, కోయ శ్రీహర్ష రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి చేరుతున్న వరద నీటి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐ.టి, పరిశమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో నెలకొన్న వరద పరిస్థితులకు ప్రజలు భయాందోళన చెందవలసిన అవసరం లేదని, అధికార యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అత్యవసర సేవలు అందిస్తుందని తెలిపారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు సామర్థ్యం 20 టి.ఎం.సి. కాగా ఇప్పటి వరకు 14.7 టి.ఎం.సి. నీరు ఉందని తెలిపారు. గోదావరి నది పరివాహక ప్రాంతాలలోని ప్రజలకు వరద నీటి కారణంగా ఇబ్బందులు ఏర్పడకుండా దిగువ ప్రాంతాలకు ప్రాజెక్టు నుండి ప్రణాళిక ప్రకారంగా వరద నీటిని విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయాలలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, అత్యవసర సేవల నిమిత్తం ప్రజలు సంప్రదించవచ్చని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా అధికారులు చేపడుతున్న రక్షణా చర్యలకు ప్రజాప్రతినిధులు పూర్తిగా సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, డి.సి.పి భాస్కర్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వి.రాములు, హరికృష్ణ ఎ.సి.పి. ప్రకాష్, హాజీపూర్ మండల తహశిల్దార్ శ్రీనివాస్ దేశ్‌పాండే, సహాయ ఇంజనీర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటరు మర్జింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని

అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్
వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక

వనపర్తి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటరు మర్జింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు.మంగళవారం పాన్గల్ మండలం మండల అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి ఓటర్ మర్జింగ్ ప్రక్రియను పరిశీలించారు. అసెంబ్లీ ఎలక్టరల్ రోల్ నుండి మర్జింగ్ చేసి గ్రామ పంచాయతీ, వార్డుల వారీగా ఎలక్టరల్ రోల్ తయారు చేయాలని, ఒక కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే వార్డులో ఓటు వినియోగించుకునే విధంగా జాబితా ఉండాలని సూచించారు. అందువల్ల మర్జింగ్ ప్రక్రియ చాల జాగ్రత్తగా చేయాలని సూచించారు. సెప్టెంబర్ 6వ తేదీన అన్ని పోలింగ్ స్టేషన్లలో ఎలక్టరల్ జాబితా ప్రదర్శించాల్సి ఉంటుందని అన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అంగన్వాడి కేంద్రంలో రిజిస్టర్లు, స్టాక్ పరిశీలించారు.

పిడి డిఆర్డిఏ ఉమాదేవి ఎంపీడీవో కోటేశ్వర రావు, ఎంపీవో సిడిపిఓ తదితరులు వెంట ఉన్నారు.



## ఎల్ వో సి అందజేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మండలం,గుంపుల గ్రామానికి చెందిన మొగిలి అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్లో పరీక్షలు చేయించుకోగా అపిరేషన్ తప్పనిసరి అని వైద్యులు తెలపగా మొగిలి కి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయక నిధి ద్వారా రూ. 1,25,000/- ఒక లక్ష ఇరవై ఐదు వేల రూపాయల ఎల్ వో సి చెక్కును మంగళవారం రోజున ఉదయం ఎమ్మెల్యే నివాసంలో వారి మొగిలి కి అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గుంపుల గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు చొరవ తీసుకొని బ్రిడ్జిపై రక్షణ గోడ

సిపి రాకతో మానేరు బ్రిడ్జిపై రక్షణ ఏర్పాట్లు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



గుంపుల-తనుగుల గ్రామాలను కలుపుతూ మానేరు నదిపై నిర్మించిన రోడ్డు బ్రిడ్జి పై నిర్మించిన రక్షణ గోడ ఒకచోట రెండు సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు కూలిపోయింది.

నిత్యం రద్దీగా ఉండే ఈ బ్రిడ్జిపై రక్షణ ఏర్పాట్లలో నిర్లక్ష్యం తగదని ప్రజలు అధికారులకు విన్నవించినా ఎవరూ స్పందించలేదు. నాయకులు సైతం ఎవరూ రక్షణ చర్యలు చేపట్టలేదు. అయితే సోమవారం రోజున వరదల కారణంగా శ్రీరాంపూర్ లో వ్యక్తులు గల్లంతైన విషయంపై ఆరా తీయడానికి వచ్చిన రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఐపీఎస్ మానేరు బ్రిడ్జిని పరిశీలించి వెంటనే రక్షణ గోడ నిర్మించాలని ఆదేశించగా స్థానిక పోలీసులు ఆగమేఘాలపై స్పందించి పని పూర్తి చేశారు. పోలీసులు చొరవ తీసుకొని బ్రిడ్జిపై రక్షణ గోడ నిర్మించడంపై ప్రజలు వారిని ప్రశంసిస్తున్నారు. ఇన్నాళ్లు అధికారులు, నాయకులు పెడచెవిన పెట్టిన రక్షణ గోడ వ్యవహారాన్ని పోలీస్ కమిషనర్ చొరవ తీసుకొని పరిష్కరించడంతో ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు మానవత్వంతో స్పందించిన తీరులో అధికారులు, నాయకులు కృషిచేసి అధ్వాన్న స్థితికి చేరిన గుంపుల ఇందుర్తి రోడ్డును సైతం బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## అకాల వర్షానికి నష్టపోయిన రైతులను అదుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్

సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు



గత రెండు రోజులుగా కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన రైతులను తక్షణమే అదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వం డిమాండ్చేశారు. మండలంలోని రాపల్లి, బ్రాహ్మణపల్లి, కలకోట, మోటమర్రి, రాయన్నపేట గ్రామాల్లోని సాగుచేస్తున్న దెబ్బతిన్న పత్తి, మిరప, వరి, పెసర పంటలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైరా నది పరివాహక ప్రాంతమైన సాగుచేస్తున్న పంటలను గత మూడు రోజులుగా కురిసిన వర్షాలకు దెబ్బతిన్నాయన్నారు. వరద నీరుతో పాటు బురద పెద్దఎత్తున వంటపొలాల్లో చేరి మేట వేసి రైతులకు తీవ్ర నష్టం మిగిల్చిందన్నారు. మిరప సాగు ఇప్పటికే ఎకరానికి సుమారు రూ. లక్ష పైగా పెట్టుబడులు పెట్టారన్నారు. పత్తి పూత, కాయ దశలోనే పూత రాలి, కాయలు కూలాయన్నారు. వరి, పెసర బురదతో మేట వేసి పూర్తిగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి దెబ్బతిన్న పంటలను నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఏనుగు రవికుమార్, ఏనుగు రామకృష్ణ, కొండవనేని రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకోవడంలో ముందు చూపు లేకపోవడం వల్లనే భారీ నష్టం..!

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.......

వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక

ప్రకృతి విపత్తులను ఎదుర్కోవడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం



రైతులకు జరిగిన పంట నష్టం పై బులెటిన్ విడుదల చేసి రైతులను ఆదుకోవాల మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ... వరద బాధితులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని పకృతి విపత్తులపై ముందుచూపు జాగ్రత్త లేకపోవడం వలనే భారీ నష్టం జరిగిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన నివాసంలో మంగళవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ముందు చూపు జాగ్రత్త లేకపోవడం వల్ల వరదల నష్టం ఎక్కువగా జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వం వరద బాధితులను కాపాడలేకపోవడం కనీసం ప్రభుత్వం ఉందన్న ధైర్యం కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో మంత్రులు ప్రభుత్వ యంత్రాంగం ఉండి కూడా వరద బాధితులను కాపాడలేనీ స్థితిలో ఉందని దాని కారణంగా తొమ్మిది మంది మృత్యువాత పడ్డారని అన్నారు. వరదలలో చిక్కుకున్న వారిని కాపాడటానికి హెలికాప్టర్ సహాయంతో సంఘటన స్థలానికి సమయానికి చేరి ఉంటే వారు బ్రతికే అవకాశం ఉండేదని దీనికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే కారణమని తీవ్రంగా ధ్వజమెత్తారు. ఆనాడు ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రకృతి విపత్తులతో మృతి చెందిన కుటుంబానికీ 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్ నాయకులు మరి ఈనాడు పకృతి విపత్తుల కారణంగా మృతి చెందిన కుటుంబాలకు కేవలం 5 లక్షలు ప్రకటించడం ఏంటని ప్రశ్నించారు. బేషరతుగా మృత్తి చెందిన కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతులకు పంట పొలాలు వరదలతో ఎంత మేరకు పంట నష్టం జరిగిందో అంచనా వేసి బులెటిన్ విడుదల చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పుర చైర్మన్ గట్టు యాదవ్, మాజి పుర వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ బోలెమోని లక్ష్మయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రమేష్ గౌడ్, ఉంగ్ల%శీ% తిరుమల్, బీఆర్ఎస్ మీడియా ఇంచార్జ్ నందిమల్ల అశోక్, బీఆర్ఎస్ నాయకులు సుగూరు రాము, గులాం ఖాదర్ ఖాన్, స్టార్ రహీమ్, పరంజ్యోతి, జోహేబ్ హుస్సేన్, చిట్యాల రాము, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ మరియు మండల అధికారులతో. జిల్లా కలెక్టర్. ఆశీష్

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి 3 సెప్టెంబర్ 2024.




అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ కలెక్టర్ కార్యాలయం నుండి డివిజన్ మరియు మండల సాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధిక వర్షాల ప్రభావం ఇంకా ముగిసిపోనందున అధికారులు అప్రమత్తంగా ఉండి ఎలాంటి ప్రాణా, ఆస్తి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అధిక వర్షాలతో చెడిపోయిన రహదారులను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించి వెంటనే రిపేర్ చేయాలని అన్నారు. అధిక వర్షాల వలన చనిపోయిన వారి వివరాలు, దెబ్బతిన్న ఇండ్ల వివరాలను అందించాలని రెవెన్యూ శాఖ అధికారులు ఆదేశించారు. అధిక వర్షాల వలన పాఠశాల భవనాలు దెబ్బతిని ఇబ్బందిగా మారిన పాఠశాలల వివరాలను అందించాలని, మరియు అవసరం అనుకుంటే పాఠశాలను సరి చేసేవరకు హాలిడేను ఇవ్వాలని. విద్యాశాఖ అధికారులకు సూచించారు. వంగిపోయిన విద్యుత్ స్తంభాలను సరిచేయాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించారు. వ్యాధుల ప్రబలకుండా అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో పారిశుధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించాలని అన్నారు. వైద్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో వివిధ శాఖల జిల్లా అధికారుల తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



జిల్లాలోని వరద ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని . అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు తెలిపారు .మంగళవారం రోజున రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ , పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ల తో కలిసి ఎల్లంపల్లి ప్రాజెక్టును పరిశీలించారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుమాట్లాడుతూ, ఎగువ కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎల్లంపల్లి ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండుకుండలా మారుతుందని, ముంపు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు సామ్యర్థం ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో తీరును పరిశీలించి, ప్రజలను అప్రమత్తం చేస్తూ , అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందిఎస్ ఆర్ ఎస్ పి , కడెం ప్రాజెక్టుల నుండి పెద్దఎత్తున వరద ప్రవాహం ఎల్లంపల్లి కి రావడంతో 33 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారుజిల్లాలోని వివిధ నీటిపారుదల ప్రాజెక్టులకు వరద వచ్చే నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని , రెవెన్యూ పోలీస్ మున్సిపల్ , నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తు కు ఉన్నంత విద్య

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం.

జనగాం జిల్లా బచ్చన్నపేట మండలం లో గోపాల్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో, అంగన్వాడీ కేంద్రంలో,పోషణ్ మాలో భాగంగా అంగన్ వాడి కేంద్రంలోని స్కూల్ పిల్లల తల్లి దండ్రుల చేత కథను చదివించి ఆ ఫ్లాష్ కార్డ్స్ చే కథలను పిల్లలకి మరియు వారి తల్లిదండ్రులకి అవగాహణ కల్పించారు అంగన్ వాడి సెంటర్లో కూడా పూర్వ ప్రాథమిక విద్యను ప్రయివేట్ స్కూల్ కి దీటుగా చెప్పడానికి కావలసిన మెటీరియల్స్, ఆక్టివిటి బుక్స్ మనకు ప్రభుత్వం అందిస్తుంది కావున ప్రతీ ఒక్కరు ఏ డబ్ల్యు సి.కి పంపించినట్లైతే వారికి మంచి విద్యాబోధన అందిస్తారని మన ఐసీడీఎస్ సూపర్వైజర్,మనోహర అవగాహణ కల్పించారు,ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రెటరీ కవిత, ఏ డబ్ల్యు టి. భాగ్య,లక్ష్మి, అంగన్వాడి ఆయాలు అంబవ, యాదలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## రోడ్ల మీదనే మురుగునీరు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లోని గ్రామాలలో చినుకు రాలితే రోడ్లు చిత్తడవుతున్నాయి,మురుగు నీళ్లతో గ్రామాలలోని కొన్ని కాలనీలాలో మురుగు నీరుతో వార్డులలో డ్రైనేజీ వ్యవస్థ ఉన్నా కొన్ని రోజుల నుండి నీరు రోడ్లమీద నిలిస్తున్నాయి. దాని వళ్ల అక్కడ దోమల కారణంగా వర్షాకాలంలో కాలనీలో రోగాలు వచ్చి అక్కడి జనాలు ఎంతో ఇబ్బంది పడే ప్రమాదం ఉన్నది ముందు చూపు తో క్రిమి సంహరక మందులు చల్లాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామాలలోని సమస్యలు స్థానిక సంస్థల ఎన్నికలు జరగక సర్పంచులు లేక ఇలా ఉన్నాయని ప్రజలు అనుకుంటున్నారు రాష్ట్ర ప్రభుత్వము నియమించిన పత్యేక అధికార్లు వీటి మీద దృష్టి పెట్టాలని లేకపోతే సమస్యలు ఇంకా జఠిలం అవుతాయని,.కాబట్టి ఇప్పుడైనా ఉన్నతాధికారులు దృష్టి పెట్టి పరిష్కార మార్గం చూపాలని గ్రామాలలోని ప్రజలు,కాలనీల వాసులు కోరుతున్నారు.

# కనుల పండగ గా
# శ్రీ కృష్ణ పల్లకి ఊరేగింపు

### బచ్చన్నపేట లో ఘనంగా శ్రీ కృష్ణ పల్లకి ఊరేగింపు

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**



జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో హిందూ జ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా, కన్నుల పండుగగా జగత్ గురువు శ్రీ కృష్ణ భగవానుని ప్రతిమ ఊరూరేగింపు జరిగింది.



ఈ సందర్భంగా జనగామ కమిటీ అధ్యక్షులు శ్రీనాధ్ శ్రేష్టి మాట్లాడుతూ ఈ ప్రపంచమంతయు ఏ శక్తి ఆధారంతో నిలిచి ఉన్నదో, ఆకాశములో సూర్యచంద్ర నక్షత్ర, గోళములు ఏ శక్తి ఆధారంతో తమ గమ్యములు తప్పక తేలియాడుచున్నవో, అణువణువునా ఏ శక్తి దైవముగా నిలచి అధిపతిగా ఉన్నదో. సకల దేవతలు ఏ శక్తిని దేవుడని పూజిస్తున్నారో, భూమి మీద గల అన్ని మతములకు ఏ శక్తి దేవునిగా ఉన్నదో. ఆశక్తియే ఒక మానవునిగా వచ్చిన జన్మ శ్రీకృష్ణునిది. శ్రీకృష్ణ చే చెప్పబడిన భగవద్గీత సారాంశమైన బ్రహ్మ, కర్మ, భక్తి యోగ సమాచారం తెలుసుకొని నిజమైన ధర్మమార్గమును ఆచరించాలని ఆశిస్తున్నాము అని తెలిపారు . ఈ కార్యక్రమంలో జనగాం, భువనగిరి, చేర్యాల కమిటీ సభ్యులు గ్రామస్తులు భక్తులు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆపద సమయంలో స్వచ్ఛంద సంస్థలు సహాయం చేయడానికి ముందుకు రావాలి :: జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్.
## ఆర్ డి టి సంస్థ ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ.

**ప్రజా గొంతుక న్యూస్**
**ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.**



ములుగు సెప్టెంబర్ 3: ఆపద సమయంలో స్వచ్ఛంద సంస్థలు సహాయం చేయడానికి ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. మంగళవారం తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో వర్షాల ద్వారా నష్టపోయిన 16 కుటుంబాలకు టార్పాలిన్ , 14 రకాల నిత్యవసర సరుకులను జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఆర్ డి టి సంస్థ ప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆపద సమయంలో సహాయం చేయడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని వారికి ప్రోత్సాహం అందించడం జరుగుతుందని తెలిపారు. తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో రెండు రోజులు కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న 16 గృహాలకు వారి కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని త్వరలోనే ప్రభుత్వం నుంచి కూడా నష్టపరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల స్పెషల్ ఆఫీసర్ డి ఎం హెచ్ ఓ డాక్టర్ అలెం అప్పయ్య, స్థానిక తహసిల్దార్ రవీందర్ , ఆర్ డి టి సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.